18.6.54

నాలుగు పేజీలు ఐ.జి 0-1-0

గోలకొండ పత్రిక

తెలంగాణమునుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

ఫోన్ నెం. 4280

హైదరాబాద్ 18-6-54 శుక్రవారం

గోలకొండ పత్రిక
సంవత్సర చందా ఐ.జి. రు. 25-0-0
ఆరుమాసముల చందా „ „ 13-0-0
మూడు మాసముల „ „ „ 6-12-0

మూడు మాసములకు తక్కువ చందా తీసికొనబడదు.

మేనేజరు
గోలకొండ పత్రిక

సాపితము 1925
రిజిస్టరు నెం. 45

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

సంపుటము 7
సంచిక 140

100332

శ్రీమతి పండిత్ యుగోస్లావియా ప్రయాణం

బొంబాయి, జూన్ 17

నమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిత్ ఢిల్లీనుండి బొంబాయికి వచ్చినది.

శ్రీమతి పండిత్ జెనీవాకు ఈనెల 19 వ తేదీన ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ సూపర్ కాన్స్టలేషన్‌లో వెళ్ళగలరు. అక్కడినుండి యుగోస్లావియాకు మార్షల్ టిటోతో ఆహ్వానంపై 9 రోజుల పర్యటనకై వెళ్ళుతున్నారు. తర్వాత వీరు యు.కె.కు 12 రోజులు వెళ్ళి భారతదేశమునకు జులై 17 వ తేదీన రాగలరు.

[యు.పి.ఐ]

ఆశయ సిద్ధి తర్వాతనే ఫ్రెంచిండియా పోరాట విరమణ

ఫ్రెంచి పరిపాలకుల రాజకీయపుటెత్తులకు మోసపోము: శ్రీ రెడ్డియార్

నెట్టపాక్కమ్, జూన్ 17

"ధ్యేయాన్ని అందుకొనే వరకు ఎట్టి పరిస్థితిలోగూడా నా అహింసా యుతమగు పోరాటాన్ని విరమించము. ఫ్రెంచి ప్రభుత్వపు రాజకీయపు ఎత్తులు ముమ్మల మోసపుచ్చలేవు" అ ఫ్రెంచి ఇండియా విముక్తి ఉద్యమంలో ప్రముఖపాత్రి వహిస్తున్న ఫ్రెంచి ఇండియా సోషలిస్టు పార్టీ నాయకుడు పి. ముత్తుకుమారప్పరెడ్డియార్ నేడొక ఇంటర్వ్యూలో తెలిపాడు.

కరైకాల్ యొక్క పకీరిస్వామి పిళ్లై ఫ్రెంచి ప్రభుత్వ విధానాన్ని వివరిస్తూ చేసిన ప్రకటననుగురించి ఫ్రెంచి ఇండియా విముక్తి ఉద్యమంలో ఏమైనా మార్పులు రాగలవా? ఉద్యమం ఆపుచేయబడగలదా? అని ప్రశ్నింపగా పైవిధంగా సమాధానమిచ్చాడు శ్రీ రెడ్డియార్.

ఫ్రెంచి రాజకీయ నాయకులు చేస్తున్న సూచనలు వారు ఫ్రెంచి ఇండియా ప్రజల న్యాయమైన వాంఛను గుర్తించారని తెలుపు జాతీయ గౌరవానికి భంగకరం కాని విధంగా రెఫరెండం వినా ఈ లంకల భారత దేశంలో కలుపబడానికి ఇతరమార్గాల ఆలోచింప కోరుతున్నారని అనగా ఈ విధంగా తలపడం అపోహయే కాగలదని ముత్తుకుమారప్ప స్వామి రెడ్డియార్ అన్నారు. శ్రీ పకీరిస్వామి వాస్తవమైన భారతీయ దేశభక్తుడని అతను ఫ్రెంచి స్థావరాలు తక్షణమే మాతృదేశంలో చేరవలెనని కోరుతున్నారని వారు గూడా పలుమారులు ఫ్రెంచి ఇండియా ప్రజావాంఛను గుర్తించుమని ఫ్రాన్సును కోరారని తెలిపారు.

"ఇప్పటికీ వీరు నూటెంటనే ఉన్నారు. పూర్వంకన్నా నన్నిహితమైనారు. వారు ఫ్రెంచి అధికారుల సందేశమేమిటో తెలిపారు. అంతకన్నా మరేమీలేదు." అని అంటూ ఫ్రెంచి ప్రభుత్వానికి వలసతత్వాన్ని భారత దేశంలో వదలుకొనవలెనని ఉంటే ఇండియా ప్రభుత్వపు ప్రతిపాదనలకు ఎందుకు అంగీకరింపరాదు? ప్రజా ప్రతినిధుల సంస్థల నిర్ణయం తర్వాత ఈ వలసలనుండి తొలగిపోదలుస్తే మునిసిపల్ కౌన్సిళ్ళ కమ్యూన్లకు ఎన్నికయినవారు చేసిన నిర్ణయాలు చాలవా? అని ప్రశ్నించారు. ఫ్రెంచి సామ్రాజ్యవాదులు భారత ప్రభుత్వం మరియు ఫ్రెంచి ఇండియా నాయకుల మధ్య భేదాభిప్రాయాలు కల్పించాలని ఉద్దేశిస్తుండవచ్చును. కాని ఆశయాలు అడియాసలు కాగలవు. ఫ్రెంచి మరియు భారతప్రభుత్వములు సంప్రదింపులు జరుపుకుండగా మా ఉద్యమ వేగాన్ని తగ్గించాము. ఈ సంప్రదింపుల దోరగా ఫ్రెంచివారు ఇక్కడ పోలీస్ బందోబస్తును అధికం చేశారేకాని తమ దురుద్దేశాన్ని మానుకోలేదు. మాపోరాటం ఆశయ సాఫల్యం వరకు సాగుతూనే ఉండగలదు" అని ప్రకటించారు.

(యు.పి.ఐ.)

'మాస్టర్ జీ' నాటక ప్రదర్శనము

హైదరాబాద్, జూన్ 17

16 వ తేదీన హైదరాబాదు వై.యం.సీ.ఎ. హాలులో వ్యవసాయ మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి గారి అధ్యక్షతను నిర్వహింపబడిన ఇండియన్ నేషనల్ థియేటర్ వారి 'మాస్టర్ జీ' నాటకప్రదర్శనం ఉత్తమ స్థాయినందుకొని అధికసంఖ్యలోవచ్చిన ప్రేక్షకుల ఆమోదమును పొందినది. ఆదర్శాలకు వాస్తవప్రపంచానుభవములకు మధ్య మానవుని సంఘర్షణ, వ్యక్తి పురోగమనము, సమాజపు నిర్ణయములకు గల పరస్పర వైరుధ్యం, పరిస్థితులకు అంతరాత్మకు గల నిరంతరరాపిడి సంఘములోని భిన్న దృక్పథముల వారి సృజన విధ్వంసశక్తులు, సజీవంగా చిత్రింపబడిన నాలుగు రంగముల సాంఘిక నాటక 'మాస్టర్ జీ' ప్రదర్శనకాలము రెండున్నర గంటలు రక్తి కట్టగ శ్రీ డి. రాజేశ్వరరావు, శేఖర్‌గ శ్రీ ఎ. ఆర్. కృష్ణ, శారదగా శ్రీమతి కుమారి వాణి, బాబుగ శ్రీ యస్. సి. మూర్తి సేఠ్‌జిగ శ్రీ గిడుతూరిసూర్యం గుమాస్తాగ శ్రీ రాజారాందాస్, జంకర్‌గ శ్రీ పి. బిపల్‌రావు, మంకర్‌గ శ్రీ పి. రామారావు, పెద్దమనిషిగ శ్రీ కృష్ణమోహన్ రావు, సబ్ ఇన్‌స్పెక్టర్‌గ శ్రీ పి. యస్. రామారావు, భీమ్‌గ శ్రీ వి. ఆర్. చారి పాత్ర వహించిరి. నాటకాంతమున కుమారి సూర్యకాంతం నృత్యప్రదర్శనము జరిగినది. అనంతరము రచయిత శ్రీ బెల్లంకొండ రామదాసుగారికి, శ్రీ పెద్దాడ రామస్వామిగారి అధ్యక్షతలో సన్మానము జరిగెను. శ్రీ రామస్వామిగారు పాత్రదారుల నందరి నభినందించుచు, ప్రత్యేకముగా 'మాస్టర్ జీ'గ నటించిన శ్రీ డి. రాజేశ్వరరావుగారి నటనను ప్రశంసించిరి. శ్రీ చెన్నారెడ్డిగారు ఇండియన్ నేషనల్ థియేటరు జీవిత సభ్యులుగ చేరుదురని ప్రకటింపబడినది. శ్రీ నారాయణమూర్తి, శ్రీ ఎ. ఆర్. కృష్ణగార్ల కృతజ్ఞతావందనసమర్పణముతో కార్యక్రమము ముగిసెను.

(మూ. ని)

గడచిన నెలలో ఉద్యోగ పరిస్థితి

ఏప్రిల్ నెలకన్నా మెరుగుగా ఉన్నటుల వివరాలు

హయిదరాబాద్, జూన్ 17

ఏప్రిల్ మాసముకన్నా మేనెలలో హయిద్రాబాద్ రాష్ట్రమందు ఉద్యోగ పరిస్థితి అభివృద్ధికరంగానే ఉన్నదని తెల్లడయినది.

ప్రభుత్వ శాఖలలోను ప్రయివేటు సంస్థలలోను గత మాసమందు ఉద్యోగములు తగినన్ని దొరికినవి.

మే నెలలో ప్రభుత్వ శాఖలలోను ప్రయివేటు సంస్థలలోను 737 ఖాళీలు ఏర్పడినవి. అంతకుక్రితపు నెలలో ఉద్యోగపు ఖాళీలు 600 మాత్రమే. ఈ సంఖ్య ఏప్రిల్ నెలకన్నా 137 అధికము. ఈ ప్రాంతపు సెంట్రల్ రైల్వేలలో 68 కేంద్ర ప్రభుత్వ శాఖలలో 57 రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో 572 ప్రయివేటు సంస్థలలో 40 ఉద్యోగములు ఖాళీగా ఉండెను. ఈ నెలలో ఉద్యోగములకొరకై స్థానిక ఎంప్లాయిమెంట్‌లో పేర్ల రిజిస్టరు చేయించుకొన్నవారి సంఖ్య 2420. ఈ నెలలో 668మందికి ఉద్యోగాలు చూపబడినవి. అంతకు క్రితపు నెల అనగా ఏప్రిల్‌లో 587 మందికే ఉద్యోగాలు చూపబడినవి.

(యు. పి. ఐ.)

ఏకభాష మాట్లాడేవారి రెండు రాష్ట్రాల కోరిక

ఆశ్చర్యకరంగా ఉన్నదని కేంద్ర హోం మంత్రి

బొరంగాబాద్, జూన్ 17

పార్లమెంటు యొక్క ఆకురాలు కాలపు సమావేశంలో కాకపోయినా, శీతకాలపు సమావేశంలో నైనా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సవరణబిల్లు ఆమోదింపబడగలదని బొరంగాబాద్ న్యాయవాదసంఘ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ డిప్యూటీ మంత్రి బి. ఎన్. దాతార్ తెలిపారు. ఈబిల్లు ముఖ్యంగా అసెంబ్లీ విధానానికి స్వస్తి చెప్పగలదు. జూరీతో విచారణ చేయడం చేయకపోవడమను నేవి రాష్ట్రాల ఇష్టానిష్టాలకు వదలివేయబడగలదు. కొన్ని రాష్ట్రాలు జూరీలతో విచారణ చేసే విధానం కూడదని అంటుంటే మరికొన్ని ఉంచవలెననే కోరుతున్నవని వీరు తెలిపారు.

శ్రీ దాతార్ భారత దేశంలోని న్యాయ వ్యవస్థ నిష్పాక్షికంగానే పని చేస్తున్నదని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వ హోంశాఖ ఉపమంత్రి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ వారిలో సభ్యత్వం ఎక్కువ అవుతున్నదని ఈ పరిస్థితిని ఇతర రాజకీయ పక్షాలు ఊతగాకొని ప్రజాశీకంలో ప్రాబల్యాన్ని పెంచుకొంటున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ముందు జనరల్ ఎన్నికలలో విజయాన్ని చూరగొనడం తథ్యమే అయినా అభ్యర్థులు ఎన్నిక అర్హమైన విధంగా జరుగాలని అన్నారు.

ఒకే భాష మాట్లాడేవారు రెండు రాష్ట్రాలను ఎందుకు కోరుతున్నారో నాకర్థం కావడంలేదని, దాతార్ అన్నారు. (యు. పి. ఐ)

పుదుచ్చేరికి ఫ్రెంచి సైనికుల రాక

ఇండియా నిరసనకు ఫ్రెంచి అధికారుల విస్మయం

ప్యారిస్, జూన్ 17

పుదుచ్చేరిలో 50 మంది ఫ్రెంచి సైనికులు దిగినందుకు నిరసనగా భారత ప్రభుత్వం తమకు అభిక్షేపణ తెలుపడంపట్ల ఫ్రెంచి అధికార వర్గాలు ఆశ్చర్యాన్ని వెలిబుచ్చాయి. ఫ్రెంచిండియాలో శాంతిభద్రతలను కాపాడవలసిన బాధ్యత ఫ్రెంచి ప్రభుత్వం మీద వున్నందున 50మంది సైనికుల్ని పుదుచ్చేరికి పంపడం 1814 నాటిఇండో ఫ్రెంచి ఒడంబడికకు ఎట్టి వ్యాఘాతము కాదని యీవర్గాలు తెలిపాయి.

ప్రస్తుత పరిస్థితులతీవ్రతను గుర్తించియే ఫ్రెంచిప్రభుత్వం యీసైనికులను యుద్ధనౌకలో కాక వ్యాపార నౌకలో పుదుచ్చేరికి పంపినట్లు యీ వర్గాలు అంటున్నాయి.

జాతీయ ప్రణాళికా ఋణం

కొత్తఢిల్లీ, జూన్ 17

1954 మే నెలాఖరువరకు జాతీయ ప్రణాళికా ఋణమునకై రు. 85.56 కోట్ల రూపాయలు సేకరింపబడినవి.

(యు. పి. ఐ)

సిర్పూర్‌లో మరి నలుగురి అరెస్టు

కార్మిక సంఘాల కార్యవర్గాల రద్దు

హయిద్రాబాదు, జూన్ 17

ఇక్కడకు చేరిన వర్తమానం ప్రకారం సిర్పూర్‌లో నేడు మరో నలుగురు సిర్సిల్కు మరియు సిర్పూరు పేపరు మిల్సు కార్మికులు అరెస్టు చేయబడినారు.

జూన్ 15వ తేదీనుండి ఆ రెండు సంస్థల తాలూకు 9 మంది కార్మికులు యింతవరకు అరెస్టయినారు. అరెస్టయినవారంతా ఈ రెండు కార్మిక సంఘాల కార్యవర్గాలలో సభ్యులు.

సిర్పూరు పట్టణంలో 141వ సెక్షన్ కూడ అమలుజరుపబడింది. ఈ రెండు యూనియన్ల కార్యవర్గాల సభ్యులందరిపై అరెస్టువారెంట్లు జారీ చేయబడినవి.

ఈ రెండు యూనియన్ల కార్యవర్గాల మొత్తం సంఖ్య 41. అందు సిర్సిల్కు 21, సిర్పూరు పేపర్ మిల్స్ 20.

ప్రస్తుతపరిస్థితిదృష్ట్యా యూనియన్ నియమావళిలోని అవకాశాన్ని పురస్కరించుకొని ఈ రెండు యూనియన్ల కార్యవర్గాలు రద్దు చేయబడి ఒక కార్యాచరణ సంఘం ఏర్పాటు చేయబడిందని ఐ. ఎన్. టి. యు. సి. ప్రతినిధి ఒకరు నేడు తెల్పారు.

ఈలోగా జూన్ 19, 20 తేదీలలో ఐ.ఎన్.టి.యు.సి. (హయిద్రాబాద్ శాఖ) కార్యవర్గం సమావేశమై నిర్ణయంతీసుకొనే వరకూ జూన్ 18వ తేదీన జరుగవలసియున్న సత్యాగ్రహం నిలిపివేయబడింది.

ఐ.ఎన్.టి.యు.సి. కార్యవర్గం రెండురోజుల సమావేశంలో ప్రదేశ్ కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీమల్లప్ప కౌలూరు కార్మికమంత్రి డా॥ జి. యస్. మేల్కోటే, కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ ఎం. ఎస్. రాజలింగం కూడ పాల్గొంటారు.

రాష్ట్ర పి. ఎస్. పి. కార్యవర్గసమావేశం

ఈ నెల 22, 23 తేదీలలో

హయిద్రాబాద్, జూన్ 17

హయిద్రాబాద్ రాష్ట్ర ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గ అత్యవసర సమావేశం ఈనెల 22, 23 తేదీలలో జరుగగలదు.

ఈ సమావేశంలో చర్చింపబడే విషయాలలో రాష్ట్రాల పునర్నిర్మాణ సమస్య ఒకటి. రాష్ట్ర భవిష్యత్తు గూర్చి పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా కొందరు పార్టీ వ్యక్తులు బహిరంగముగా భిన్నాభిప్రాయాన్ని ప్రకటించి ఉండిరి. హైద్రాబాద్ సికింద్రాబాద్ నగరాలలో త్వరలో జరుగనున్న మునిసిపల్ ఎన్నికలకు అయత్నం కావడాన్నిగూర్చి గూడా పార్టీ కార్యవర్గం పరిశీలింపగలదు.

యు.పి.ఐ

భారత విదేశాంగ కార్యదర్శి

ఆర్. కె. నెహ్రూతో ఫ్రెంచి కౌన్సలరు సమావేశం

కొత్తఢిల్లీ, జూన్ 17

భారతదేశంలోని ఫ్రెంచి రాయబార వర్గ కార్యాలయపు కౌన్సలర్ కౌంట్ డిమారోలస్ నేడు భారత ప్రభుత్వ విదేశాంగ శాఖ కార్యదర్శి ఆర్. కె. నెహ్రూతోకలసి పాండిచేరిలో ఫ్రెంచి సైనికులు దిగడాన్నిగూర్చి మాట్లాడారు. ఈ ఫ్రెంచి కౌన్సలర్ పిలిపించబడిన సైనికులు సాధారణ శాంతి భద్రతకేనని చెప్పబడినది.

(యు. పి. ఐ)

సమాచార పౌర సంబంధ శాఖ

బూర్గుల రంగనాథ రావు నియమించబడుట లేదు

హైద్రాబాద్: జూన్ 17

హయిదరాబాద్ ప్రభుత్వ ముఖ్యమంత్రియైన శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారి కుమారుడు శ్రీ బూర్గులరంగనాథరావుగారు త్వరలోనే రిటైరయిన కొనున్న శ్రీ జానకిప్రసాద్ స్థానంలో సమాచార పౌరసంబంధ శాఖడిప్యూటీ డైరెక్టరుగా నియమించబడనున్నట్లు జూన్ రేవ తేదీనాటి గోలకొండ పత్రికలో నొక వార్త ప్రచురితమైయుండెను. ఈ వార్త నిరాధారమైనదనియు ఆ నియామకం జరిపే ప్రయత్నం ప్రభుత్వం చేయలేదనియు అధికారిత్యా మాకు తెలియజేయబడింది.

(గో. ప. సం)

పారిశుభ్య అవ్యవస్థత

వర్షఋతువు ఆరంభంలో అంటువ్యాధుల నిరోధానికై జాగ్రత్తచర్యలు

హయిద్రాబాద్, జూన్ 17

తమ ఇండ్లనుపరిసరాలను ఆరోగ్యవంతంగాపరిశుభ్రంగా ఉంచవలసినది గా హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషను నగర ప్రజలకు నేడు విజ్ఞప్తి చేసినది.

వర్షఋతువుప్రారంభమైనది. వర్షాలతోపాటు ఈగలు బురద అపరిశుభ్రత అధికం కాగలదు. వీటితో కలరా, విరేచనములు, వాంతులు మొదలగు అంటురోగములు వ్యాపించే ప్రమాదమున్నది. అందువల్ల ఈకాలంలో ఇండ్లను పరిసరాలకు ఎంతో పరిశుభ్రం ఉంచవలసిన అవసరం కలదు.

ఈసందర్భంలో మునిసిపాలిటీ ప్రజలను ఈదిగువ నియమములను అనుసరించవలసినదిగా కోరుతున్నది.

అతిగా మాగినపండ్లనుగాని ముక్కిన మురుగనున్న పండ్లనుగాని తినకూడదు.

తినే పదార్థాలన్నింటిపైన ఈగె వాలకుండాను దుమ్ము పడకుండాను చూడవలెను.

వాంతులు విరేచనాలు ఏఇంటిలో లేక ఏ ప్రాంతంలో ప్రారంభమైనా వెంటనే మునిసిపల్ హెల్తు స్టాఫుకు తెలుపవలెను. వెంటనే వారు అవసరమైన సహాయాన్నిచ్చి వ్యాధి ఇతర ప్రాంతములకు వ్యాపించకుండా నిరోధక చర్యలను తీసుకొనగలరు,

కార్పొరేషన్ ప్రత్యేకంగా టీ స్టాల్స్‌ను, హోటళ్ళను, రెస్టారెంట్లను శుభ్రంగా ఉంచవలసినదిగా వాటి యజమానులను కోరుతున్నది.

యు. పి. ఐ.

సోవియట్ రాయబార ఉద్యోగులపై నిర్బంధాలు

పాకిస్థాన్ ప్రభుత్వంచే విధింప నిర్ణయం

కరాచి, జూన్ 17

పాకిస్థాన్ ప్రధాని మహమ్మదలీ నేడు పార్లమెంటులో పాకిస్థాన్ ప్రభుత్వం సోవియట్ రాయబార ఉద్యోగులపై కొన్ని నిర్బంధాలను ప్రయోగింపనున్నదని ప్రకటించాడు.

సోవియట్ యూనియన్‌లో పాకిస్థాన్ రాయబార ఉద్యోగులపై విధింపబడినటువంటి నిర్బంధాలే వీరిపై ప్రయోగింపబడగలవని ఇతనుసూచించాడు, యు.పి.ఐ.

తాజ్‌గ్లాస్ ఫ్యాక్టరీ

జీతాలు లభించనందుకు సత్యాగ్రహం

హయిద్రాబాదు, జూన్ 17

తాజ్‌గ్లాస్, ఫ్యాక్టరీ కార్మికులు గడచిన మూడు రోజులనుండి పనిమానివేత సత్యాగ్రహాన్ని జరుపుతున్నారు. వీరిస్థితి రెండు నెలలబట్టి జీతం దొరకడం లేదని తెలుస్తున్నది.

ఈ ఫ్యాక్టరీ పనివారల సంఖ్య 4 వందలవరకు గలదు. (ఎ,ఎన్.ఎస్.)

సిర్పూర్ కార్మిక వివాద

తాత్కాలిక ముఖ్యమంత్రి వద్దకు రాయబారం

హయిద్రాబాద్, జూన్ 17

నిన్న అరెస్టుచేయబడిన సిర్పూర్ పేపర్ మిల్లుయొక్క కార్మిక సంఘ కార్యవర్గపు తొమ్మండుగురు సభ్యులు ఒకటి రెండు రోజులలో విడుదలచేయబడగలరని తెలుస్తున్నది.

కార్మికుల బోనసు సమస్యపై ఈ నెల 18 వ తేదీ నుండి కార్మికసంఘం పని మాని వేతనత్యాగ్రహాన్ని ప్రారంభింప నిశ్చయించడంపై ఈ అరెస్టులు జరిగినవి. ఈనెల 19, 20 తేదీలలో రాష్ట్ర ఐ.ఎన్.టి.యు.సి. కార్యవర్గం సమావేశమై పూర్తిసమస్యను చర్చించే వరకు ఈసత్యాగ్రహం వాయిదావేయబడినది. ఈకార్యవర్గ సమావేశంలో పాల్గొనవలసినదిగా రాష్ట్ర కార్మిక మంత్రి డాక్టర్ జి.ఎస్. మేల్కోటేకు కార్మిక శాఖా ఉపమంత్రి ఎమ్.ఎస్. రాజలింగంగారికి ఆహ్వానాలు ఇవ్వబడినవి,

పైన పేర్కొనబడినటులతొమ్మండుగురు అరెస్టు చేయబడటమేకాకుండా సిర్పూర్ పట్టణంనుండి అయిదుగురు కార్మిక నాయకులు ప్రభుత్వంచే బహిరింపబడినారు.

అధ్యక్షులు జి. అంజయ్య నాయకత్వాన ఐ.ఎన్.టి.యు.సి. నాయకుల ప్రతినిధివర్గం తాత్కాలిక ముఖ్యమంత్రి దిగంబర్‌రావు బిందూను నేటి సాయంత్రం కలసినది. సిర్పూర్‌లోని కార్మిక పరిస్థితి వివరించడమైనది. శ్రీ బిందూ సానుభూతియై పరిశీలింపగలనని అన్నారు, అదికాక ఉద్దేశింపబడిన సత్యాగ్రహం వాయిదా వేయబడినది కూడాను. [యు.పి.ఐ.]

ఖమ్మం జిల్లా పత్రికా రచయితల సంఘం

ఖమ్మం, జూన్ 17

ఖమ్మంజిల్లా వర్కింగ్ జర్నలిస్టుల యూనియనుకు ఈ క్రింది కార్యవర్గం ఎన్నుకోబడింది: అధ్యక్షుడు: శ్రీ కె. సత్యనారాయణ రావు, ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. కె. మూర్తి, సంయుక్త కార్యదర్శులు: శ్రీ హీరాలాల్ మోరియా, సి. హెచ్. లక్ష్మీనరసింహారావుగారలు. సభ్యులు శ్రీయుతులు ఊటుకూరు రంగారావు, ఎం. ఎల్. నరసింహారావు, ఎం. రాజారావు, డి. నాగేశ్వరరావు గారలు.

ఈ క్రింది సభ్యులతో ఆర్థికసంఘం కూడ యేర్పాటుచేయబడింది. శ్రీయుతులు బత్తరాజు రామారావు (అధ్యక్షుడు), బి. సత్యనారాయణరావు, ఎం రామకిషన్‌రావు' కె. బాబూరావు, వనం నరసింహారావు, కనపర్తి సత్యనారాయణరావు, కె. కిషన్‌రావు, ఎం. శ్రీనివాసరావు, కవిరాజమూర్తి, ఎస్. ఎస్. మూర్తి, బి. పురుషోత్తం, బి నారాయణరావు, కొలిపాక రామచంద్రరావుగారలు.

టర్కీ పాకిస్థాన్ సైనిక సంప్రదింపులు

త్వరలోనే కరాచీ అంకారాలలో ప్రారంభం

కరాచీ: జూన్ 17

పాకిస్థాన్ మరియు టర్కీమధ్య సైనికసంప్రదింపులు అంకారా మరియు కరాచీలలో, జరుపవలసిన తేలుస్తున్నది. టర్కీనుండి వచ్చిన తర్వాత పాక్ ప్రధాని మహమ్మదు నేడు ఈ విషయాన్ని వెల్లడిచేశాడు. తన టర్కీ ప్రయాణఫలితాలు సంతృప్తికరంగానే వున్నవని ఈ చలికాలంలో టర్కీ అధ్యక్షులు మరియు ప్రధాని పాకిస్థాన్‌కు రాగలరని ఇతను తెలిపాడు.

ప్రస్తుతపు ఒప్పందం ప్రకారం ఒక దేశం పైదురాక్రమణ జరిగిన రెండవదాని సహాయానికై వెళ్ళవలసి ఉండగలదని పాకిస్థాన్ ప్రధాని అన్నాడు. అయినా ఈ ఒప్పందానికి ఉత్తర అట్లాంటిక్ వ్యవస్థ రాజ్యంగా టర్కీపైబడే బాధ్యతలో పాకిస్థాన్‌కు సంబంధ ముండబోదని సూచించాడు. ఇతను టర్కీ పాకిస్థాన్ ఒప్పందంలో చేరవలసినదిగా సిరియాను తాను అర్థింప లేదని అన్నాడు. (యు. పి. ఐ.)

రష్యా ఇజరాయిల్ సంబంధము

జెరుసలమ్, జూన్ 17

ఇజరాయిల్ మరియు సోవియట్ యూనియన్ మాస్కో మరియు టెల్ అవీవ్‌లోని లెగేషన్లు రాయబారస్థాయికి మార్పు నిర్ణయించుకొన్నవి.

యు. పి. ఐ.

భూమిలెక్కల సేకరణలో పరిహారం

వరంగల్, జూన్ 17

భూమిలెక్కలు తీసుకొనబడిన తాలూకాలలో పట్వారీలకు వారివేతనంలో 25 శాతం పారితోషికంగా ఇవ్వాలని హయిద్రాబాద్ ప్రభుత్వం నిర్ణయించడంపట్ల తాలూకా గ్రామోద్యోగులలో అశాంతి ప్రబలింది.

తాలూకా గ్రామోద్యోగుల సంఘ ప్రతినిధులు శ్రీ ఇ. నరసింహారావు, పి. హెచ్. వెంకట కృష్ణారెడ్డిగారలు ఈ విషయమై క్రింది ప్రకటన చేస్తున్నారు:

"ప్రభుత్వపు ఈ నిర్ణయం చాలా నిరాశాయుతంగా ఉన్నది. వివిధజిల్లాలలో ఫారంకు 2 అణాల మొదలు 8 అణాలవరకు ఇవ్వాలని గ్రామోద్యోగులు కోరారు. ప్రభుత్వం యీ పరిస్థితిని బాగు చేయడానికి మారుపాడు చేసింది. తెలంగాణా జిల్లాలలోని పెద్దగ్రామాలను ఉదాహరణగా తీసుకొన్న ఈచెల్లింపు ఇంతకుముందు ఉంటుండే 6 పైసలకన్న తక్కువ. గ్రామోద్యోగులు దీనికొరకై పెట్టించుకాయకష్టంతో పోల్చితే ఈపరిహారం చాలతక్కువ. ఈ ప్రభుత్వ నిర్ణయం గ్రామోద్యోగులెవరికీ సమ్మతముగా ఉండదని మేము భావిస్తున్నాము. తమ అభ్యర్థనలు ఆమోదింపబడేవరకు ఐక్యంగా ఆందోళనజరపాలని గ్రామోద్యోగులకు, వీరిని బలపరచాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము".

దిల్దార్ హుసేన్

హయిద్రాబాద్, జూన్ 17

హయిదరాబాద్ రిటైర్డు చీఫ్ ఇంజనీరు దిల్దార్ హుసేన్‌ను సెంట్రల్ ప్లానింగు అండ్ డెవలప్‌మెంట్ బోర్డు హయిద్రాబాద్ శాఖకు అనధికార సభ్యునిగా రాష్ట్రప్రభుత్వం నియమించినది. భారతప్రభుత్వపు ప్లానింగ్‌కమిషన్ టెక్నికల్ కమిటీకి దిల్దార్ హుసేన్ సభ్యుడు (యు.పి.ఐ.)

ప్రభుత్వ ధనం స్వాహా చేసిన పోస్టాఫీసు గుమస్తా అరెస్టు

ఆగ్రా, జూన్ 17

ఆగ్రాలోని హెడ్ పోస్టాఫీసులో గుమస్తాగా పనిచేస్తున్న భగవాన్ అనునాతనిని ఐ.పి.సి. 409 * క్లాస్ ప్రకారం పోలీసులు అరెస్టుచేశారు. ప్రభుత్వ ధనం కొన్ని వందలవరకు యీతడు స్వాహాచేసినట్లు ఆరోపింపబడింది.

యితనితో సంబంధంఉన్న యీ పోస్టాఫీసులోని మరొక గుమస్తా పరారీలో ఉన్నాడు.

బి.ఇ.పరీక్షా ఫలితాలు

హయిద్రాబాద్, జూన్ 17

మొదటి సంవత్సరం

1, 2, 4, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 16, 17, 18, 20, 21, 26, 27, 28, 30, 35, 38, 39, 40, 42, 43, 45, 46, 48, 49, 51, 55, 56, 58, 59, 60, 62, 63, 65, 66, 68, 69, 70, 71, 72, 73, 75. 77, 78, 80, 82, 83, 86, 87, 89, 90, 91, 93, 94, 102.

పూర్తి చేసినవారు 110, 111, 112, 113, 114.

ద్వితీయ సంవత్సరం

115, 117, 119, 122, 123, 124, 126, 128, 129, 130, 131, 132, 133, 135, 136, 137, 138, 139, 141, 143, 147, 148, 150, 153, 154, 155, 157, 158, 159, 161, 162, 163, 166, 167, 168, 170, 171, 172, 173, 174, 175, 177, 178, 179. 180, 183, 185, 188, 190.

పూర్తి చేసినవారు 195.

ఉత్తీర్ణులు:- 197, 198, 200, 203, 204, 205, 206, 207, 208.

పూర్తి చేసినవారు [195] 223.

తృతీయ సంవత్సరము

సివిల్ - మెరిట్‌ను బట్టి

ప్రథమతరగతి

280, 225, 262, 234.

ద్వితీయతరగతి

224, 226, 229 230, 231, 232 233, 236, 237, 238, 239, 240, 241, 242, 243, 245, 246, 247, 249, 250, 251, 256, 257, 258, 259, 260, 263, 264, 265, 266, 267 268, 269, 270, 271, 272, 273, 274, 276, 277, 278, 279, 284, 285, 286, 287, 288, 289, 291, 292, 293, 294, 295, 296.

ఎలెక్ట్రికల్

ప్రథమ 297, 300.

ద్వితీయ 303, 304, 308, 309, 311, 312, 314.

మెకానికల్

ప్రథమ 324.

ద్వితీయ 315, 317, 318, 320, 321, 324, 326, 327, 328, 329, 331.

'జాతీయ ఋణ' ఉద్యమం

విస్తృతంచేయడానికి రాష్ట్ర కాంగ్రెసు కార్యకర్తల సమావేశం

హయిద్రాబాద్, జూన్ 17

రాష్ట్రంలో "జాతీయఋణ" ఉద్యమాన్ని విస్తృతము చేయడానికిగాను రాష్ట్రమంతటా కాంగ్రెసు కార్యకర్తల సమావేశాన్ని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు త్వరలో ఏర్పాటుచేస్తారని పి.సి.సి ప్రతినిధి ఒకరు నేడు తెలిపారు.

ఈ సందర్భంలో భాషా సమస్య యితర కాంగ్రెసు వ్యవహారాల విషయమై కాంగ్రెసు అధ్యక్షుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పి.సి.సి అధ్యక్షునికి వ్రాసిన లేఖలో వెలిబుచ్చబడిన భావాలు కార్యకర్తలకు వివరించబడుతవి.

మీ కండ్లు నుండి జాగ్రత్త!

ఒకొక్కప్పుడు కొలదిపాటి అజాగ్రత్త, విశేష నష్టమునకు కారణమగుచున్నది. ముఖ్యముగా మీరు, వర్షకాలపుకప్పుల వలె, మీ ప్రతి పట్టణమందును, ప్రతి గ్రామమందును పాకికి పోయిన కంటిఅద్దముల వ్యాపారస్తులనుండి జాగ్రత్తగా నుండుడు. వీరు, కోటు, పతోను, మొదలగు వేష భూషణముల తోను వ్యామోహింప జేయు మాటలతో, మిమ్ముల మోసగించుచుందురు. వారు, తమ్ము తాము. మా కంపెనీ ఏజంట్లుగను, లేక మా బంధువులని గూడ చెప్పుకొందురు. మొన్న మొన్నటివరకు డాక్టర్ లుఖ్మాన్‌గారే స్వయముగా జిల్లాలలో పర్యటించుచుండిరి. కాని వారు ప్రస్తుతము, నిజాం పాహి రోడ్డున మరొక షోరూం (ప్రదర్శనశాల) స్థాపించియున్నారు, అచట వారు స్వయముగా నుండవలసిన కారణమున, ప్రస్తుతము వారి జిల్లాల పర్యటనము ఆగిపోయినది. కావున, జిల్లాలలోను, తాలూకాలలోను గల రోగులు స్వయముగా హయిదరాబాదు వచ్చి, డాక్టర్ లుఖ్మాన్‌గారితో ప్రత్యక్షముగా గలసికొనగలరు. ప్రతి మూడు సంవత్సరముల కొకసారి నేత్రపరీక్షకుని ద్వారా, మీ నేత్రపరీక్ష చేయించుకొని మీ దృష్టి ఎట్లున్నది తెలిసికొనుట మీ ప్రథమకర్తవ్యము. కావున నేడే మీ రాష్ట్రపు ప్రఖ్యాత నేత్రవైద్యులు వ పరీక్షకులును, కంటిఅద్దముల తయారుచేయువారును అగు డాక్టర్ ఎస్. ఎం. లుఖ్మాన్‌గారిలో (1954 మే 1 శనివారమునాడు సాయంత్రము ఆరు గంటలకు హయిదరాబాదు ప్రభుత్వ ఆరోగ్యశాఖా మాత్యులచే ప్రారంభింపబడిన) వారి నూతన ప్రదర్శనశాల "జనతా ఆప్టిక్స్" ఆబిడ్ సర్కిల్ సమీపమున, మోజాంజాహీ మార్కెటునకు పోవు నిజాంపాహి రోడ్డు పైన ఉదయము 9–0 గంటల నుండి సాయంత్రము 8 గంటల వరకు సంప్రదించి, సలహాపొందుడు.

మేనేజరు:— షోరూమ్
"జనతా ఆప్టిషన్స్"
న్యూ వసంతవిహార్ లాడ్జ్ యెదుట.
నిజాంపాహీ రోడ్డు, పూర్వపు కంటి వైద్యులు డా॥ అబ్దుల్ రహీమ్‌గారి నివాసానా
హయిదరాబాదు.
Khan and Sons

గోలకొండ పత్రిక

జయ సం॥ జ్యేష్ఠ॥ బ॥ ౨ శుక్రవారం

విశాలాంధ్ర ధ్యేయం

విశాలాంధ్రసమస్య తెలుగువారి అనైక్యానికి మరో మచ్చుతునక కాకుండా చేసుకొనవలసిన బాధ్యత తెలుగువారిపైననే కలదు. విశాలాంధ్ర ఏర్పడినందున జరిగెడి నష్టములను రెండు తెనుగురాష్ట్రాలవారు లెవ్వరును సుస్పష్టము చేయుటలేదు. రెండు తెనుగు రాష్ట్రముల అభిప్రాయమే ఇంకను ఒక సంపూర్ణ స్వరూపమునకు రాలేదని తోచుచున్నది. రెండు తెలుగురాష్ట్రములనినచో ప్రత్యేక తెలంగాణమే కావలెనను అభిప్రాయము లేదని యిటీవల ఒక వివరణ వెలువడినది. కాని హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ అనుబంధ నివేదికా సమర్పణ నిమిత్తము సమావేశమై రెండు తెలుగు రాష్ట్రాల ప్రతిపాదనను గురించి వివరించిన విధానమును పరికించినచో అది ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర నిర్మాణాభిప్రాయమునే వ్యక్తము చేయునట్లున్నది. తెలంగాణములోని కొన్ని జిల్లాలను, ఆంధ్రరాష్ట్రములోని రాయలసీమ ప్రాంతమును కలిపి యొక రాష్ట్రముగను తెలంగాణమందలి మరికొన్ని జిల్లాలను ఉత్తర సర్కారులను కలిపి మరొక రాష్ట్రముగను చేయదలచుట అసంగతము. వెనుకబడిన ప్రాంతమంతయు ఒక రాష్ట్రముగ నేర్పడ వలయునన్నచో రాయలసీమయు తెలంగాణములోని దక్షిణజిల్లాలను కలిపి ఏర్పరచదలపోసిన రాష్ట్రముతో అటు విశాఖపట్నం జిల్లాకూడా కలువవలసి యుండును. కాగా యీ రాష్ట్రము తూర్పు, పశ్చిమ పాకిస్థాన్‌లవలె రెండు భాగములు కావలసి వచ్చును. లేదా విశాఖపట్నమును ఉత్తరసర్కార్లతోనే కలుపవలయునన్నచో వెనుకబడిన ఆ ప్రాంతమునకు అన్యాయము చేసినట్లుకాదా? కావున వెనుకబడిన ప్రాంతము, ముందుపడిన ప్రాంతము అను భేదమును విడనాడి ముందుపడినవారు వెనుకబడిన వారికొరకు కృషిచేయడానికి పూనుకోడంద్వారాగాని వెనుక బడినవారు ముందుపడినవారినుండి కావలసిన సహాయాలను పుచ్చుకొనుట ద్వారాగాని ఆంధ్రుల సమైక్యతను నిలుపుటయే ఉత్తమము.

రెండు తెలుగు రాష్ట్రములన్న ప్రత్యేక తెలంగాణమను అభిప్రాయమైనచో ఆ 9 జిల్లాల రాష్ట్ర మెంత స్వయం సమృద్ధమగునో ఆలోచింపవలెను. ఈ తొమ్మిది జిల్లాలలో అనేక ఫ్యాక్టరీలు పరిశ్రమలు ఉన్నవని ఆ మధ్య ఒకరు ప్రకటించియున్నారు. పరిశ్రమలు, ఫ్యాక్టరీలవల్ల ఎంత ఉత్పత్తి జరుగుచున్నదో గమనింపవలసి యున్నది. ముఖ్యముగా తెలంగాణమున వారా ప్రకటనలో పేర్కొన్న పరిశ్రమలన్నియు దాదాపు కార్మిక వివాదాలతో సతమతమగుచున్నవియే. వాటివలన రాష్ట్ర సంపత్తి కెంత లాభము కలుగునో దురూహము. పరిశ్రమలమాట వేరుగా ఉంచినను ముందు కావలసినది ఆహార స్వయంసమృద్ధి, దానికి కావలసిన ప్రాజెక్టులు ఆంధ్ర, హైద్రాబాద్ ప్రభుత్వాల మధ్య ఏకాభిప్రాయం కుదరక నందికొండ ప్రాజెక్టును ఇంతవరకు సాధించుకోజాలని పరిస్థితిలో ఉన్న ఆంధ్రదేశం ముందు యీ రెండు రాష్ట్రాల నిర్మాణమేజరిగితే కృష్ణ,గోదావరి నదుల నీటికోసం, కాశ్మీర్ నదులనుండి ప్రవహించే నీటికోసం ఇండియా-పాకిస్థాన్‌లమధ్య ఏర్పడిన వైరుధ్యంవంటి వైరుధ్యానికి పాల్పడవుకదా! ఆంధ్రదేశం మొత్తాన్ని సస్యశ్యామలం చేయగలిన కృష్ణా, గోదావరీ నదులు రెండు తెలుగు రాష్ట్రాల్లోగుండా ప్రవహించవలసి వస్తుంది. ప్రభుత్వాలు రెండైనప్పుడు వాటిపై ప్రాజెక్టుల విషయంలో వాటినీటిని వినియోగించుకోడం విషయంలో పరస్పర స్పర్ధలు ఏర్పడి ఇరుగు పొరుగు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రదేశ అభివృద్ధినే కుంటుపరచే పరిస్థితి యేర్పడవచ్చు. ఆ విధంగా రెండు తెలుగు రాష్ట్రాల సిద్ధాంతం తాత్కాలిక రాజకీయదృష్టితో సమంజసమనిపించినప్పటికి మొత్తం ఆంధ్రదేశ సంపత్తి అభివృద్ధి దృష్ట్యా వైమనస్యకారకమే అవుతాయని మా అనుమానం.

కాగా రెండు తెలుగు రాష్ట్రాల అభిప్రాయాన్ని వదలుకొని విశాలాంధ్రను నిర్మించడానికి తెలుగు వారంతా ఏక కంఠ్యంతో నిలువడమే శ్రేయస్కరం. రాజకీయంగా, అధికారికంగా, పారిశ్రామికంగా, ఆర్థికంగా, నైతికంగా వెనుకబడిఉన్న ప్రాంతాలకు ఎట్టి హామీలు కావలయునో అట్టి హామీలన్నింటిని పొంది ముందు పడినవారితోపాటు, వెనుకబడినవారుకూడా అభివృద్ధికి వచ్చి విశాలాంధ్రలో తెలుగువారందరూ సమైక్యంగా పనిచేసి మొత్తం భారతదేశానికి వన్నెతెచ్చారనిపించుకోడంమంచిదికాదా? రెండు తెలుగు రాష్ట్రాల ప్రతిపాదన అటువంటిహామీలు పొందడానికి గాను ఉద్దేశించబడిన ప్రతిపాదన అయినట్లయితే ఆంధ్రదేశ భవిష్యత్తుతో చెలాటలాడుతున్నట్లే కాగలదు. ఆంధ్రుల్లో అనైక్యత ఉన్నదంటూ ఫజులీ కమిషన్ రాష్ట్ర విభజననే త్రోసిపుచ్చినట్లయితే మనం చెడిపోవడమే కాకుండా లోటి కన్నాటక మహారాష్ట్ర సోదరులనుకూడా చెడగొట్టినవారమవుతాము. విశాలాంధ్ర నిర్మాణంవల్ల జాతీయైక్యత దెబ్బతింటుందని వాదించే అనాంధ్ర నాయకులకు మనం చులుకనైపోతాం. మన భవిష్యత్తు ఎంతక్రుంగిపోయినా, మన జాతీయ జీవితం ఎంత చులకనైపోయినా సరే యీ అనైక్యతను కాపాడుకోవలసిందే అనే దృఢ్వధం ఎవరికీ ఉండదనే మేము భావిస్తున్నాం.

విశాలాంధ్రసమస్య యావదాంధ్రులకు చెందిన సమస్య. విశాలాంధ్రనిర్మాణంవల్ల మన హక్కులకు, మన విశ్వాసానికి భంగం వస్తుందన్న అనుమానంతో విశాలాంధ్రనే వద్దనడం కన్నా మన హక్కుల్ని మనం సంరక్షించుకుంటూ తగిన హామీలు పొంది ఏకకుటుంబంగా నివసించడం మేలుకాదా? మా కట్టి లోటు లేదని చెప్పుకొని వేరు వేరుగా బ్రతుకదలుచుకొన్న మరుక్షణం నుండి ఉప్పుకో, పప్పుకో ప్రక్కింటికి పోయి చేయి జాచే బదులు సమష్టికుటుంబంగా నివసిస్తూ మనలోటుపాట్లు మనమే సవరించుకుంటూ ఆంధ్రుల్లో అనైక్యత మెండు అనే అపవాదాన్ని తొలగించుకోడం మంచిదికాదా! సమాజంలో వెనుకబడిన తరగతులకు ప్రత్యేకతలు కల్పింపబడుతున్నప్పుడు ఒక రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేకతలు కోరి సాధించుకోడంలో సామంజస్యముంది గాని వెనుకబడి ఉన్నందున వేరుగా ఉంటామనడంలో దక్షిణాఫ్రికాలోని తెల్లవారి తత్వాన్ని స్వయంగా అనుకరించినట్లవుతుందేమో!

అందువల్ల వేరుగా ఉందామన్న తలంపు మానివేసి కావలసిన హామీలన్నీ పొందండి. రాజధాని హైద్రాబాదే. హైకోర్టు హైద్రాబాదులోనే ఉంచండి. ఉస్మానియా విశ్వవిద్యాలయం మనదేచేసుకోండి. తెలంగాణను అభివృద్ధికి తెచ్చే ప్రాజెక్టులన్నీ సాధించేందుకు పూనుకోండి. ఏవిధంగాను తెలంగాణ వెనుకబడి ఉండడానికి వీలులేని పరిస్థితిని కలిపించండి. ఉద్యోగాల్లో, రాజకీయాల్లో నైష్పత్తిక ప్రాధాన్యాన్ని కోరండి. చివరకు విశాలాంధ్రనేసాధించండి. ప్రజలూ, నాయకులూ, విశాలాంధ్రసమస్యను కేంద్ర దయాదాక్షిణ్యాలకు వదలవద్దనీ వివాదాభిప్రాయాలు లేక మనలో మనం పరిష్కరించుకొని కేంద్రాన్ని ఆంధ్రులందరూ ఒకటేనని నిరూపించి విశాలాంధ్ర సాధించుకోవాలనీ విజ్ఞప్తిచేస్తున్నాం.

రైల్వే పనివారి వేతనాలు

పరిశీలించవలెనని డా॥ లంక సుందరంగారి ప్రకటన

కలకత్తా, జూన్ 17

రైల్వే పనివారల జీతాలవిషయమై వివులంగా విచారించేందుకు గాను ఒక వేతనాలకమిటీని నియమించాల్సిందిగా యీస్టరన్ రైల్వేమెన్సు యూనియన్ అధ్యక్షుడు డా॥ లంకసుందరం నిన్న పత్రికా విలేఖరులగోష్ఠిలో మాట్లాడుతూ అన్నారు.

రైల్వే బడ్జెటును లోటులేకుండా చేసుకోడంకోసం రైల్వేపనివారిని ఆకలితో మాడనివ్వడం సరైనపద్ధతి కాదని ఆయనఅన్నారు. అందువల్ల రైల్వే ఆర్థికశాఖను సాధారణార్థిక శాఖనుండి విడదీయడానికి ఉద్దేశించి లోకసభచే యేర్పాటుచేయబడిన కమిషన్ ముందుగా రైల్వేపనివారి వేతనాలను గురించి పరిశీలన జరపాలని ఆయన కోరారు.

గత పర్యాయం పేకమిషన్ విచారణలు జరిపి కావించిన సిఫార్సుల్ని ప్రభుత్వం పూర్తిగా అమలు జరుపలేదనీ మూడవతరగతి, నాల్గవతరగతి ఉద్యోగులపరిస్థితి గత ఎనిమిదిసంవత్సరాలబట్టి దిగజారిపోతున్నదనీ అందువల్ల ప్రధానశాఖయైన రైల్వే శాఖలోని ఉద్యోగుల వేతనాలవిషయంపరిశీలించడంకి అవసరమనీ డా॥ లంక సుందరం అన్నారు.

కాపాడుకోవలసిందే అనే దృఢ్వధం

ఎవరికీ ఉండదనే మేము భావిస్తున్నాం.

విశాలాంధ్రనిర్మాణంవల్ల మన హక్కులకు, మన విశ్వాసానికి భంగం వస్తుందన్న అనుమానంతో విశాలాంధ్రనే వద్దనడం కన్నా మన హక్కుల్ని మనం సంరక్షించుకుంటూ తగిన హామీలు పొంది ఏకకుటుంబంగా నివసించడం మేలుకాదా? మా కట్టి లోటు లేదని చెప్పుకొని వేరు వేరుగా బ్రతుకదలుచుకొన్న మరుక్షణం నుండి ఉప్పుకో, పప్పుకో ప్రక్కింటికి పోయి చేయి జాచే బదులు సమష్టికుటుంబంగా నివసిస్తూ మనలోటుపాట్లు మనమే సవరించుకుంటూ ఆంధ్రుల్లో అనైక్యత మెండు అనే అపవాదాన్ని తొలగించుకోడం మంచిదికాదా! సమాజంలో వెనుకబడిన తరగతులకు ప్రత్యేకతలు కల్పింపబడుతున్నప్పుడు ఒక రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేకతలు కోరి సాధించుకోడంలో సామంజస్యముంది గాని వెనుకబడి ఉన్నందున వేరుగా ఉంటామనడంలో దక్షిణాఫ్రికాలోని తెల్లవారి తత్వాన్ని స్వయంగా అనుకరించినట్లవుతుందేమో!

అందువల్ల వేరుగా ఉందామన్న తలంపు మానివేసి కావలసిన హామీలన్నీ పొందండి. రాజధాని హైద్రాబాదే. హైకోర్టు హైద్రాబాదులోనే ఉంచండి. ఉస్మానియా విశ్వవిద్యాలయం మనదేచేసుకోండి. తెలంగాణను అభివృద్ధికి తెచ్చే ప్రాజెక్టులన్నీ సాధించేందుకు పూనుకోండి. ఏవిధంగాను తెలంగాణ వెనుకబడి ఉండడానికి వీలులేని పరిస్థితిని కలిపించండి. ఉద్యోగాల్లో, రాజకీయాల్లో నైష్పత్తిక ప్రాధాన్యాన్ని కోరండి. చివరకు విశాలాంధ్రనేసాధించండి. ప్రజలూ, నాయకులూ, విశాలాంధ్రసమస్యను కేంద్ర దయాదాక్షిణ్యాలకు వదలవద్దనీ వివాదాభిప్రాయాలు లేక మనలో మనం పరిష్కరించుకొని కేంద్రాన్ని ఆంధ్రులందరూ ఒకటేనని నిరూపించి విశాలాంధ్ర సాధించుకోవాలనీ విజ్ఞప్తిచేస్తున్నాం.

చేనేత కార్మికుల స్థితిగతులు

కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి అభిప్రాయం

బొంబాయి, జూన్ 17

సహకారోద్యమం కూడ పరిమితమయినదే అయినప్పటికీ చేనేత పారిశ్రామికుల కష్టనష్టాలు తీర్చడానికి అది ఒక్కటే మార్గమని కావునసాధ్యమయినంత మందిని ఆ ఉద్యమంక్రిందికి తేవాలనీ కేంద్రపారిశ్రామిక మంత్రి శ్రీ జి.జి- కృష్ణమాచారి అఖిల భారత చేనేతబోర్డు మూడవ సమావేశములో మాట్లాడుతూ అన్నారు. 1952 లో పరిస్థితికన్న చేనేతపరిశ్రమ యిప్పుడు అభివృద్ధిలోకి వచ్చిందని ఆయన అన్నారు.

చేనేత పరిశ్రమకుగాను ప్రత్యేక ధనాన్ని కేటాయించడం అటుంచి కోర్స్ మీడియంవస్త్రాలపై ఎక్సయిజు పన్నును, విదేశీప్రత్తిపై దిగుమతిపన్నును విధించడంవలన పరిస్థితి కొంత సడలిందని ఆయన అన్నారు. గతఏడాది 6రి మిలియన్ గజాల వస్త్రం ఎగుమతి అయిందనీ, ఈ యేడాది మరింత ఎక్కువ చేనేతవస్త్రం ఎగుమతి కావాలని ఆశిస్తున్నాననీ ఆయన తెలిపారు. చేనేత పారిశ్రామిక బోర్డువారు అమలు జరపడానికి వీలయిన చిన్నచిన్న సిఫారసులన్నీ సూచించవలసిందిగా కేంద్రమంత్రి కోరారు.

బోర్డు కార్యక్రమాలను గురించి వివరిస్తూ శ్రీ కృష్ణమాచారి చేనేత కార్మికులకు అప్పులివ్వడంలో ఆలస్యము జరుగుతున్నదనీ, ఈక్రమమిదంతా త్వరగా జరిగేట్లుచేయాలనీ అన్నారు. చేనేతవస్తువుల అమ్మకంవ్యవహారాన్ని గురించి మొత్తం భారతదేశానికి ఒక విధానం అమలుపరిచేముందుగా అసలు ఏ యే వస్తువులు ఎంతెంత ఉత్పత్తి అవుతాయో వాటి అవసరమెంత వుందో తెల్సుకోవలసి ఆయన అన్నారు.

సహకార సంఘాలక్రిందికి వచ్చిన చేనేత కార్మికులను ప్రోత్సాహపరచవలసి ఉన్నప్పటికీ సహకారసంఘాల్లో చేరక వ్యక్తి గతంగాపనిచేసున్న వారిని నిర్లక్ష్యపరచరాదని ఆయన తెలిపారు.

మన అనైక్యతను అందరికీ చాటాలా?

తెలుగువారు ఒక్క రాష్ట్రంలో ఇముడలేని పరిస్థితికల్పించరాదనిశ్రీచుండిజగన్నాథం

హైద్రాబాద్, జూన్ 17

"సమైక్యాంధ్ర రాష్ట్ర నిర్మాణం దగ్గరకొస్తున్న సమయంలో తెలుగువారు తమలో తాము నివారించుకోడం మిగుల విచారకరమైన విషయం. నూదీ బెజ్జంలోనుండి ఒంటె దూరిపోగలదేమోగాని ఎంత ప్రధానసమస్య అయినా బద్దరు తెలుగువారు ఏకీభవించడం అసాధ్యమనిపిస్తున్నది" అని హైద్రాబాద్ భూదాన యజ్ఞసమితి సభ్యుడు శ్రీ చుండి జగన్నాథంగారు విశాలాంధ్ర సమస్యపై వాదోపవాదాలను ప్రస్తావిస్తూ నేడొక ప్రకటన చేశారు.

ఈ చారిత్రాత్మక సమయంలో గతంనుండి పాఠాలు నేర్చుకొని ఒక నూతనాధ్యాయాన్ని సృష్టించవలసిందిగా ఆంధ్రులకు విజ్ఞప్తిచేస్తు శ్రీ జగన్నాథంగారిలా అన్నారు.

"మహాత్మాగాంధీనుండి ప్రతి వారూ దేశ మంతటిలోకి ఆంధ్రులు తెగువను సాహస శీలాన్ని త్యాగ నిరతినుగూడి ఆశ్చర్య పోయారు. అలాగే ఆంధ్రుల్లోని అనైక్యతకుకూడా వారు అచ్చెరువు పొందారు: ఈ ఆంధ్రుల అనైక్యతే దేశ వ్యవస్థలో తెలుగువారి స్థానాన్ని కొంచపరిచింది. అంతకన్న దిగజారిపోకుండా చూసుకోవాలి. ఈ చారిత్రాత్మక సమయంలో గతంనుండి పాఠాలు నేర్చుకొని ఆంధ్ర ప్రజా జీవితంలో నూతనాధ్యాయాన్ని సృష్టించాలి, బెంగాల్ విభజనవలన ఎంత నష్టమేర్పడిందో గమనించలేదా? లార్డు కర్జన్ బెంగాల్‌ను విభజించదలచినప్పుడు బెంగాలీలంతా ఏకకంఠ్యంతో ఎదురు నిలిచారు. తర్వాత నాయకులు బెంగాల్‌ను విభజించడంతో ప్రజలు దానికి తగిన పేనాల్టీ ఇచ్చుకోవలసి వచ్చింది.

మాతృస్వస్త్యం, మాతృభాష ఒకే విధమైనవి. ఒకేభాష వారిమధ్య ఏర్పడే సఖ్యత చెరుపబడరానిది. మనకు ప్రాంతీయ సమస్యలున్నమాట వాస్తవమే. అందువల్ల అందరూ ఒకచోట జేరి సమస్యలన్నీ చర్చించుకొని ఒకటిగా ఉన్నందువల్ల ఏ ప్రాంతానికీ అన్యాయం జరుగజాలదని నిశ్చయించుకోవాలి. గుజరాత్ ప్రజలు, తమిళులు అందరూ ఒకేరాష్ట్రంలో ఉండగలుగుతున్నప్పుడు వారివలెనే తెలుగువారు కూడా ఒక్కరాష్ట్రంలో ఇముడలేరా? యు. పి. రాష్ట్రం విభజింపబడుతుందనే ఆశతో రెండు తెలుగురాష్ట్రాల వాదం బలపడుతున్నది. కాని యు. పి. విభజనవలన సమైక్యాంధ్రవాదం బలపడాల్సి ఉంది. ఆంధ్రులందరి మేధశ్శక్తి ఒకచోటజేర్చి సరైన పద్ధతిని ఎన్నుకోవాలి. ఈ రోజుల్లో అంతర్జాతీయ వివాదాల్లో మధ్యవర్తులుగా పనిచేయాలని అందరూ ఇండియాను కోరుతున్నారు. ఒక రాష్ట్రంలోని ప్రాంతీయ సమస్యలనే మేము ఐకమత్యంతో పరిష్కరించుకోజాలని పరిస్థితిలో ఉన్నామని మనం ప్రపంచానికి చాటుకోవాలా?

పార్టీ నాయకత్వం

శాసనసభ్యులకు శ్రీ నెహ్రూ హితవు

న్యూఢిల్లీ, జూన్ 17

కాంగ్రెస్‌వాదుల్లో క్రమశిక్షణ అవసరమనీ ముఖ్యమంత్రిగాని ప్రధాన మంత్రిగాని పార్టీ నాయకుడుగానే చూడాలనీ కాంగ్రెస్ అధ్యక్షులు పండితజవహర్‌లాల్ నెహ్రూ ఢిల్లీ కాంగ్రెస్ వ్యవహారాల సందర్భంలో ఒక నోట్ ఇస్తూ అన్నారు. ముఖ్యమంత్రిగాని ప్రధాన మంత్రిగాని వారి వారి వ్యక్తిత్వాల సంగతి అటుంచితే వారుపార్టీ చిహ్నాలనీ ఆ చిహ్నాలను మనం గౌరవించాలనీ శ్రీ నెహ్రూ తెలిపారు.

"ముఖ్యమంత్రి, ప్రధానమంత్రులు ప్రభుత్వ భవనానికి మూల స్తంభాలు. తమ పార్టీకి వారు నాయకులు, వారు ఒక గ్రూపుకు మాత్రమేకాక మొత్తం పార్టీకి నాయకులు కావున అందరూ వారిని గౌరవించాలి, పార్టీ సమావేశాల్లో చర్చలకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి, శాసనసభ్యులకు పార్టీవ్యవహారాలతో సన్నిహిత సంబంధం ఉండాలి. పార్టీ నాయకుడు పార్టీకే కాక మొత్తం అసెంబ్లీకే బాధ్యత వహించి ఉండాలి. అలాగే సభ్యులు మొత్తం శాసనసభలో వారంతా అయినట్లు గౌరవం ఉంచాలి. ఈ విషయాలను మనస్సులో ఉంచుకోడం అవసరం."

అమెరికాచే 53 దేశాలకు సాంకేతిక సహాయం

వాషింగ్టన్, జూన్ 16

అమెరికా విదేశ సహాయ శాఖవారు 53 దేశాలకు సాంకేతిక, శాస్త్రీయ విద్యావిషయక గ్రంథాలను సహాయం చేయడానికిగాను రాబోయే రెండు సంవత్సరాలలోను ఒక లక్షడాలర్లు ఖర్చుపెట్టనున్నట్టు నేడు ప్రకటించబడింది.

ఇందుకు కావలసిన గ్రంథాలను బుక్ ఎక్స్‌ఛేంజ్ ఇన్‌కార్పొరేటెడ్ వారు సమకూరుస్తారు. ఇది లాభాపేక్షలేకుండా పనిచేసే ప్రయివేటు సంస్థ. దీనిని అమెరికాలోని విద్యాసంస్థలు, గ్రంథాలయాలు కలిసి స్థాపించాయి.

ఇందులో 36,000 డాలర్లు లాటిన్ అమెరికాకు, 32,000 డాలర్లు సమీప ప్రాచ్యానికి, 18000 డాలర్లు ఆగ్నేయ ఆసియాకు. 10,000 డాలర్లు యూరప్‌కు పుస్తకసహాయం చేయడంకోసం వినియోగించ బడుతుందని కూడా అనికూడా అమెరికా విదేశ సహాయ సంస్థవారు తెలియజేశారు.

ఈ కార్యక్రమం ప్రకారం పుస్తక సహాయం పొందేవాటిలో ఈ దిగువ దేశాలున్నాయి: ఇండియా, నేపాల్, ఆఫ్ఘనిస్తాన్, ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్. ఇజ్రాయిల్, జోర్డాన్, లెబనాన్, లైబీరియా, లిబియా, సిరియా, టర్కీ, పాకిస్తాన్.

సంపత్తిదాన సిద్ధాంతం

శ్రీ జయప్రకాశ్ నారాయణ వివరణ

బొంబాయి, జూన్ 17

దేశంలోఎదురౌతున్న ఆర్థిక సమస్య తీరాలంటే సంపత్తిదానమేమార్గమని నిన్న ఇక్కడ పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ శ్రీ జయప్రకాశ్ నారాయణ అన్నారు. సమాజములో మార్పురావాలంటే సంస్కరణ జరగాలంటే సంపత్తిదానమే తరణ్యమని ఆయన వక్కాణించారు.

యిక సమాజాన్ని మార్చడానికి హింసావాదులు, శాసనకాండ కూడా ఉన్నాయి. అయినా అవి పరిమితశక్తి కలవి. కాబట్టి సంపత్తిదానమే సరైన పద్ధతి అని జయప్రకాశ్ అన్నారు.

సంపత్తిదానంవలన జీవితాన్ని ఒక నూతన దృక్కోణంనుండి చూడడము తటస్థిస్తుందనీ, దానితో ప్రతివాడూ తనతోటివాని జీవితంపట్ల బాధ్యతను గుర్తించితీరవలసిన దానిని కొంతత్యాగం చేయడానికి పూనుకోవాలనీ జయప్రకాశ్ తెలిపారు. త్యాగం ఎవరికో అధీనముచేయబడనక్కరలేదు గాని యేలా వినియోగించాలో మాత్రము చెప్పబడాలని ఆయన అన్నారు.

మలయాలో రేడియో ఫోన్ సర్వీస్

బొంబాయి, జూన్ 17

ఇండియా, మలయాల మధ్య నేరుగా నిన్న రేడియోఫోన్ సర్వీసు ప్రారంభింపబడింది. దీనితో భారత ప్రభుత్వం విదేశాలతో ఏర్పరచుకున్న కమ్యూనికేషన్ల విధాన్లలో మరోఘట్టం జరిగింది.

రాజభవన్‌నుండి ఈ రేడియోఫోన్ సర్వీసును ప్రారంభిస్తూ బొంబాయి గవర్నర్ శ్రీ జి. ఎస్. రాజ్వాడే పింగపూర్ గవర్నర్ సర్ జాన్‌నికల్‌కు సందేశం పంపారు.

మలయాలో రేడియోఫోన్ సర్వీస్ ఏర్పడడానికి ముందు ఇండియానుండి బ్రిటన్, ఇండోనీషియా, ఈజిప్టు, ఇరాక్, జపాను, కూవాత్, హాంగ్‌కాంగు; స్విట్జర్లాండ్, కెన్యా, బెహరైనులతో రేడియోఫోన్ సర్వీస్ పనిచేస్తున్నది.

ఈ రేడియోఫోన్ సర్వీసును ప్రతి బుధ,శుక్ర వారాల్లో 9 నుండి 11 గంటలవరకు మూడునిముషాలవరకూ ఉంచే యూనిట్ కాల్ కు రు. 40పోస్టు ప్రజలు ఉపయోగించుకోవచ్చు. మూడు నిముషాలు దాటిన తర్వాత ప్రతినిముషానికి 13-8- కట్టాలి. 2-11-0 రిపోర్టు ఫీజు.

మునిసిపల్ కార్మికులకు కార్పొరేషన్ విజ్ఞప్తి

సికింద్రాబాద్, జూన్ 17

మున్సిపల్ కార్మికులకు మున్సిపాలటీ అధికారులకు మధ్య సుహృద్భావ సంబంధాలను బలపరచడానికిగాను వివిధకార్మిక యూనియన్లతో సంప్రదించి కార్పొరేషన్ ఒక అపీలును కావించింది. ఈ అపీలులోనిఅంశాలను పూర్తిగా అమలుజరుపడానికిగాను తమ ఆధీనంలోని కార్మికులకు ఆదేశాలివ్వడానికి ఆయాయూనియన్లు అంగీకరించాయి. ముఖ్యంగా ఈ అపీలులోని అంశాలివి:

1) పనిలోకి సరైనసమయానికిరావడం. 2) కోరినట్లుగా 8 గంటలసేపు పనిచేయడం. 3) హఠాత్తుగా రోజులు కెలలు పనిలోకిరాకుండా గైరుహాజరు కావడం. 4) అత్యవసరపరిస్థితుల్లో ఎప్పుడైనా ముందు సెలవుకాకుండా గైరుహాజరైతే మరునాడే పై అధికారి ఖండి మంజూరీతీసుకోడం. 5) ప్రివిలేజ్ సెలవుకావాలంటే 15 రోజులు ముందుగా పెట్టాలి. ఆ సమయములో అసెలవు మంజూరీకాకపోతే అధికారి పై తీవ్రచర్య తీసుకోబడుతుంది. 6) అత్యవసరమైనప్పుడుమాత్రమే సెలవు తీసుకోవాలి. 7) పైఅధికారులఆదేశాలను సక్రమంగా అనువర్తింపజేస్తూ వర్కర్లు తాముపైఅధికారులతో సౌహార్దసంబంధం ఉంచుకోవాలి. 8) తమకేదైనా కష్టనష్టాలున్నట్లయితేవెంటనే పైఅధికారితోచెప్పి పరిష్కరించుకోవాలి.

ఇలా కార్పొరేషన్ అధికారులు వర్కర్లకు అపీలు చేయడం ఇదే ప్రథమం.

పిడిఎఫ్ స్థిరతకై ప్రయత్నాలు

రావినారాయణ రెడ్డిద్వారా కమ్యూనిస్టుపార్టీ నూతన ప్రతిపాదనలు

హైద్రాబాద్, జూన్ 17

భారత కమ్యూనిస్టుపార్టీ తరఫున హైద్రాబాద్‌లోని పీపుల్స్ డెమోక్రాటిక్ ఫ్రంట్‌కు పంపబడిన రాయమూర్తి సూచన అనుసరణీయం కాదని నేను పి-డి-ఎఫ్ కేంద్ర కౌన్సిల్‌కు తెలిపాను. ఈ సందర్భంలో పి-డి-ఎఫ్ కేంద్ర కౌన్సిల్ గత రెండు రోజుల నుండి డా॥ ఎస్. ఎం. జయసూర్య అధ్యక్షతన చర్చలు జరిపింది.

రాయమూర్తి సూచన ప్రకారం హైద్రాబాద్‌లో పి-డి-ఎఫ్‌కు తిరువాన్కూర్ కొచ్చిన్‌లో కమ్యూనిస్టుల ఆధిపత్యం ఎక్కువగాఉన్నయు-డి-ఎఫ్‌కు సాత్యం ఉన్నట్లు తెలుపబడింది కనీ కాని హయిద్రాబాద్‌లో పి-డి-ఎఫ్ అటువంటి సంస్థకాదని ఇందులో అభ్యుదయ వర్గాలన్నీ సమీకరింపబడ్డాయనీ ఒక పి-డి-ఎఫ్ ప్రతినిధి తెలియ బరిచారు.

చివరకు రాయమూర్తి సూచనల్లోని వేయబడడంవల్ల స్థానిక కమ్యూనిస్టు నాయకుడు శ్రీ రావినారాయణరెడ్డి పి-డి-ఎఫ్‌లో కమ్యూనిస్టుపార్టీ సహకారాన్ని ఇకముందుకూడా సాగించేందుకుగాను ఒక ప్రతిపాదన ప్రవేశపెట్టారు.

ఈ ప్రతిపాదన సందిగ్ధంగా ఉన్నందున యీ విషయమై వివులమైన ప్రతిపాదన జరుగనిదే అంగీకరించడానికి వీలుండదని కేంద్రకౌన్సిల్ ఆప్రతిపాదనను అంగీకరించలేదు. దాని పైన సరైన వివులమైన సూచనలుచేసేందుకుగాను శ్రీ రావినారాయణరెడ్డి ఒక నెల రోజులు వ్యవధి అడిగారు. అందుకు పి-డి-ఎఫ్ కేంద్ర కౌన్సిల్ అంగీకరించింది.

కాబట్టి కమ్యూనిస్టుప

గ్రామ వార్తలు

వెనుకబడ్డజాతుల ఉద్ధరణకై కృషి

వరంగల్, జూన్ 17

"ఆది ఆంధ్ర సోషియో కల్చరల్ అసోసియేషన్" అనబడు ఒక సంస్థ త్వరలోనే స్థాపింప బడగలదు. దాని కేంద్రము వరంగల్‌లో నుండగలదు. హరిజన తదితర వెనుకబడ్డజాతుల ఔన్నత్యానికై ఈ సంస్థ పాటు పడగలదు.

ఈ సంస్థ, గ్రామాలలోని వెనుకబడ్డవారి స్థితిగతులను తెల్పు ఒక వారపత్రికను గూడ నడుపును.

సోషియల్ వర్కర్లు సంఘమొకటి యీ మధ్యనే శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ గారిని హైద్రాబాదులో కలుసుకొని ఈ సంస్థయొక్క ముఖ్యోద్దేశాలనూ, కార్యక్రమాలనూ, వివరించారు.

ఒక సోషియల్, మరియు సర్వోదయ వర్కర్ శ్రీ బి. రంగనాయకులు గారు ఈ సంస్థ కధ్యక్షులుగా నెన్నుకొన్నారు. (ఎ. ఎన్. ఎస్.)

మానుకోట తాలూకా పంచాయితీల మహాసభ

వాయిదా

డోర్నకల్, జూన్ 17

మానుకోట తాలూకా గ్రామ పంచాయితీల మహాసభ లోగడ నిర్ణయించబడిన 13వ జూన్ తేదీనమార్చబడి 27వ జూన్ 1954 తేదీనిర్ణయింపబడినది. కావున 27వ జూన్ 1954 లోగ సభయందు ప్రవేశపెట్ట దలచిన తీర్మానములు డోర్నకల్ పంచాయితీ కార్యాలయమునకు పంపవలసిన దిగా కోరనైనది.

విశ్వకర్మ విద్యార్థి వసతి గృహము

భువనగిరి, జూన్ 17

విశ్వకర్మ విద్యార్థి హాస్టల్‌లోవసతి లేని విద్యార్థులు 30-6-54వ తేదీలోగ తమ ప్రవేశ పత్రములు విశ్వకర్మ విద్యార్థి వసతిగృహం కార్యదర్శి భువనగిరికి పంపవలయును.

దివి 29-5-54 రోజు జరిగిన తీర్మానము సారముగా 15 విద్యార్థులకు మాత్రమేవసతి కల్పించబడినది. మాకు చేరిన ప్రవేశ పత్రములందులో విద్యార్థుల విద్యాయోగ్యతయున్ను విద్యార్థుల కుటుంబ ఆర్థిక పరిస్థితులను పాటించి ప్రవేశ మొసంగ బడును

వాగన్ దొంగల అరెస్టు

వరంగల్, జూన్ 17

ఈనెల 11 వ తేది గూడ్సువాగనులను పగులగొట్టి దొంగతనానికై పాల్పడ్డ ఇద్దరు వ్యక్తులు అరెస్టయినారు.

హనుమకొండ పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ యల్లారెడ్డిగారు వీరినిరైల్వే ఆవరణలో దొంగతనం చేస్తున్నప్పుడు పట్టుకొన్నారు. వారివద్దనున్న వస్తువులను స్వాధీనపరచుకోవడమయినది.

వరంగల్ జిల్లాలోని ఒక దొంగల ముఠా ఈచర్యలకై పాల్పడుతున్నదని పోలీసులు అనుమానిస్తున్నారు. కాజీపేట న్యాయాధికారుడలికనుక వారక్కడ ఈ చర్యలు సాగిస్తున్నారు.

వరంగల్ కాజీపేటలమధ్య ఆర్థికముగా వస్తువులరవాణా జరుగుతుంది. కాని పదార్థాలు వాటినిర్ణీత స్థలాలకు చేరిన తరువాత అందులో తరుగు కనబడుతున్నవి. దానిమూలంగా వర్తకులు నష్టపడడం ద్వారా ధరలుపెంచి చిల్లర కొనుగోలుదారులకు నష్టం కలిగించుచున్నారు: ఇటువంటి దొంగతనాలు ఈమధ్య తామూలంగా జరుపబడుతున్నవి.

వీరి చర్యలను అరికట్టడానికి పోలీసులు చర్యతీసుకుంటున్నారు.

(ఎ.ఎన్.ఎస్)

రాయచూరు జిల్లాలోని గ్రామంలో హత్య

హయిద్రాబాద్, జూన్ 17

రాయచూర్ జిల్లాలోని ఒక గ్రామములో భీమప్ప అనునాతడు జూన్ 10 వ తేదీన కాల్చివంపబడినట్లు అధికారపూర్వకంగా తెలియబరచబడింది.

ఈసందర్భములో గురంగౌడుఅను నాతడు అరెస్టుచేయబడినాడు. అతని వద్దగల తుపాకి స్వాధీనపరచుకోబడినది.

తెలంగాణ భవిష్యత్తు

త్వరలో పి. ఎస్. పి. కార్యవర్గం సమావేశం

వరంగల్, జూన్ 17

హైద్రాబాద్ రాష్ట్రంలో తెలుగు ప్రాంతాల భవిష్యత్తును గురించి నిర్ధారించడానికి మరో సమావేశం ఏర్పాటు చేయాలని కొందరు సభ్యులు కోరినందున ఆ విషయమై ఆలోచించేందుకు పి. ఎస్. పి. కార్యవర్గం త్వరలో సమావేశం కాగలదని ఇక్కడి విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర పి. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ మాధవరెడ్డి అన్నారు.

ఈ సమస్యపై కార్యవర్గం పూర్తిగా సమాలోచిస్తుందనీ రాష్ట్ర మజ్దూర్ సంఘ తీర్మానానికి కూడా తగు విలువ ఇవ్వబడగలదనీ తెలుస్తున్నది.

గోషామహల్ హైస్కూల్లో తెలుగు తరగతులు

హైద్రాబాద్, జూన్ 17

సిద్ధిఅంబర్ బజార్‌లోని ఘోషా మహల్ ఉన్నతపాఠశాలలో ఈ సంవత్సరంనుండి మరికొన్ని తరగతులలో తెలుగు మీడియంలో బోధన ప్రారంభించబడును. (ఎ. ఎన్. ఎస్.)

గంగోత్రి హిమానీ నదానికి భారత వైమానికోద్యోగుల ప్రయాణం

న్యూఢిల్లీ, జూన్ 17

భారత వైమానికదళం పర్వతారోహకుల బృందానికి చెందిన తొమ్మండుగురు సభ్యులు గఢ్వాల్ పర్వతాగ్ర ప్రాంతాలలో మూడువారాలపాటు పరిశీలనలు జరుపనున్నారు. వీరు జూన్ 15 వ తేదీన ఋషీకేశ్ నుంచి బయలుదేరుతున్నారు. ఈ సంఘం 1951 డిసెంబర్‌లో ప్రారంభించ బడింది ఇది వారిది మూడవ పర్యటన. వారు ఈ సందర్భంలో ప్రమాణయమైన భాగీరథి నదీ లోయ ప్రాంతాలలో హెచ్చుగా పర్యటించనున్నారు. దోవలో వీరు గంగానది పుట్టుక స్థానమైన గంగోత్రి హిమానీనదాన్ని కూడా సందర్శించనున్నారు.

ఈ పర్యటనలో పాల్గొనడానికి గ్రూప్ కెప్టెన్ ఓ. పి, మెహ్రా, దళనాయకుడు జి. ఎస్. అగ్నిహోత్రి జూన్ 13 వ తేదీన ఢిల్లీనుంచి ఋషీకేశ్ బయలుదేరడానికి వెళ్ళారు.

ఇందులో స్క్వాడ్రన్ లీడర్ ఎ. సీతారామ్ ఎ. ఎన్, జంగల్‌వాలా, ఫ్లయింగ్ ఆఫీసర్ ఎన్. కె. నాయర్ జె. కె. గాంధి, కె. యు. నిబాల్, ఎ, ఎస్. విలియమ్స్, కె. కె. పాల్గొంటున్నారు.

వైమానికశాఖ సిబ్బందికి ప్రత్యేక క్లబ్బు

న్యూఢిల్లీ, జూన్ 17

భారతీయ వైమానికశాఖ ప్రధాన కార్యాలయంలోని సివిలియన్ సిబ్బంది కోసం విశ్రాంతి చేయబడుతున్న ఒక క్లబ్బును వైమానికశాఖాధిపతి ఎయిర్ మార్షల్ యస్. ముఖర్జీ జూన్ 16వ తేదీన ప్రారంభోత్సవం జరుపుతారు. వైమానికశాఖ ప్రధాన కార్యాలయంలోని సిబ్బందికి వివాద క్రీడానడుపాయాలులేని లోపాన్ని తీర్చడానికి శ్రీ ముఖర్జీ పదవిలోకి రాగానే తెలుసుకొని ఈ ఏర్పాటును చేశారు.

ఢిల్లీలోని ఇండియన్ యూనియన్ ఫైనాన్సు కార్పొరేషన్ ప్రభుత్వం పరిగణించలేదట

న్యూఢిల్లీ, జూన్ 17

ఇండియన్ యూనియన్ ఫైనాన్సు కార్పొరేషన్ అనే పేరుతో పోస్టాఫీస్ ఎక్స్‌టెన్షన్ న్యూఢిల్లీ- 5 అనే చిరునామాతో అప్పులిచ్చేవ్యాపారాన్ని సాగిస్తున్న సంస్థను గురించి దానిని నిర్వహిస్తున్నవారిని గురించి తెలుపవలసిందిగా కోరుతూ ఇండియా ప్రభుత్వానికి అనేక లేఖలు చేరినవి. ఈ సందర్భంలో ఈసంస్థ ఇండియన్ కంపెనీలచట్టంక్రిందగాని, బ్యాంకింగ్ కంపెనీల చట్టంక్రిందగాని రిజిష్టరు కాబడలేదని ఇండియా ప్రభుత్వానికి కాని, కుర్రేప్రభుత్వశాఖకుగాని దీనిలో ఎట్టిసంబంధము లేదని ఇండియా ప్రభుత్వము స్పష్టంచేయనలచుకున్నది.

దేవదుర్గలో డా॥ఎం. చెన్నారెడ్డిగారు

హైద్రాబాద్, జూన్ 17

దేవదుర్గ చరిత్రలో తొలిసారిగా అక్కడికివచ్చిన మంత్రి నరఫరా,వ్యవసాయం. ప్లానింగ్ శాఖల మంత్రి డా॥ యం. చెన్నారెడ్డిగారు జూన్ 9 వ తేదీనాడు మధ్యాహ్నం 1-0 గంట వరకు దేవదుర్గ చేరుకున్నారు. శ్రీ వారికి స్థానికులు ఘనమైన స్వాగతమిచ్చారు. డా॥చెన్నారెడ్డిగారు, వారి సతీమణి నేత్రిపర్వంగా అలంకరించబడిన వీధులగుండా వెడుతూవుంటే వేలకొలది జనసమూహం వారిని ఆహ్వానించినారు. ఎంతోమంది వ్యక్తులు, సంస్థల ప్రతినిధులు వారిరువురిని పుష్పమాలాలంకృతుల జేసినారు. నిర్ణీత సమయానికి ఎంతో ముందుగా వీధుల కిరువైపులా ప్రజలు మంత్రిగారి దర్శనం చేసుకోవడానికి గుమిగూడినారు. మంత్రిగారు, శ్రీమతి సావిత్రిదేవి గారు తమ హృదయ పూర్వకంగా ఆహ్వానిస్తున్న దేవదుర్గ ప్రజలకు కృతజ్ఞతాపూర్వకంగా నమస్కరిస్తూ వీధులగుండా నడిచి వెళుతూఉంటే పురజనుల ముఖాలపైన ఆనందం వెల్లివిరిసింది.

అధికారులకు, అనధికారులకు ఇన స్పెక్షన్ బంగళాలో ఇంటర్వ్యూలాగ గిన తరువాత వారితో తాలూకా మొత్తానికి సంబంధించిన సమస్యలను గురించి సుదీర్ఘంగా చర్చలు జరిపినారు. డా॥ చెన్నారెడ్డిగారు శ్రీమతి సావిత్రి దేవిగారు మొట్టమొదలు హరిజనవాడను సందర్శించినారు. అక్కడ వారు హరిజనబాలురకు మిఠాయిపంచిపెట్టినారు. మంత్రిగారు గ్రామస్థులు స్వయంకృషితో నిర్మించిన ఉన్నత పాఠశాలలోర్డుకు ప్రారంభోత్సవంచేసినారు. మంత్రిగారు స్థానిక ఉన్నత పాఠశాల, కర్ణాటక విద్యార్థి వాదనాలయము, గాంధీహాల్ నిర్మాణ నిధి కార్యాలయము, సరఫరా గోదాము మున్నగువాటిని సందర్శించినారు మంత్రిగారు కోరగా, స్థానిక వకీలు శ్రీ రంగయ్యగారు స్కూలుప్రక్కకు ఉన్న తమ సొంతభూమిని స్కూలుకు ఇచ్చివేయడానికి అంగీకరించినారు.

స్థానిక పురపాలక సంఘం పక్షాన మంత్రిగారి గౌరవార్థం సన్మాన పత్రం సమర్పింపబడింది. సన్మానపత్ర సమర్పణ సందర్భంలో స్థానిక థియేటరులు జనసమూహంతో నిండిపోయింది. టౌన్ మునిసిపాలిటీ అధ్యక్షుడు శరణప్ప అంచెనూరుగారు మంత్రిగారిని పరిచయంచేస్తూ దేశానికి శ్రీవారుచేసిన సేవను వారి త్యాగనిరతిని ప్రత్యేకంగా ప్రశంసించుతూ, డా॥ రెడ్డిగారు ఆశయ సిద్ధికి అనవరతం కృషిచేసే కార్యతత్పరులైన ప్రజా నాయకులు అనిఅన్నారు. సన్మానపత్రానికి సమాధానం చెపుతూ ప్రజల మాతృభాషలో ప్రసంగించలేనందుకు, తాలుక్కడికి ఇదివరకెప్పుడూ రాలేనందుకు విచారిస్తున్నానన్నారు. దేవదుర్గ తాలూకా సాంతం చాలా వెనుకబడిపోయిందని, అక్కడ అభివృద్ధి కార్యక్రమాలేవీకొన సాగకపోవడం చాలావిచారణీయంఅని అన్నారుమంత్రిగారు. అధికారులుఅనధికారులు, అక్షరాస్యులు, నిరక్షరాస్యులు, పేదలు, ధనికులు అనే తారతమ్యాలు లేకుండా ప్రజలంతా జాతీయనిర్మాణ కార్యకలాపాలలో సహకారంగాపాల్గొనవలసిందని శ్రీ రెడ్డిగారు ఉద్బోధించినారు. ప్రభుత్వం గొప్ప ప్రణాళికలపైన వ్యయంచేస్తున్న ధనంతో పోల్చిచూస్తే ప్రజలుచేసే ఆర్థిక సహాయం, లేక వారిస్వచ్ఛంద సేవ స్వల్పమాత్రంగా కన్పించవచ్చు. అయినప్పటికీ, ప్రజల స్వయం పోషకత్వానికి నిస్కామ సేవకు తారాణంగా ప్రజా సహకారం పరిగణనకు రాగలదు. తమజాతి మొత్తానికి చెందే ఈ సేవకు గొప్పవిలువ వుంది. సంఘంలో ఉన్నత స్థానంలో ఉన్నవారు, ధనికులు, ధనసహాయం రూపేణా మాత్రమేకాక కట్టపార చేతపట్టి గొప్ప ప్రత్యేకతను సంతరించుకొన్న ఈ జాతీయ పునర్నిర్మాణ మహాయజ్ఞంలో పాల్గొనడానికి ముందుకు రావాలని శ్రీ చెన్నారెడ్డిగారన్నారు. శ్రీకరిబసప్పగారు యం.యల్. ఏ. స్థానిక ఉన్నతపాఠశాలకు ఒకవిందును బహూకరించినందుకు, శ్రీ రంగయ్యగారు కొంతభూమి ఇవ్వగలనని వాగ్దానం చేసినందుకు మంత్రిగారు సంతోషించినారు. మంత్రిగారింకా ఈ క్రింది విధంగా ఉపన్యసించినారు.

"దేవదుర్గ పురోభివృద్ధికి గాను శ్రీ శరణప్పగారు ఇంకెన్నో పథకాజనకరములైన పనులు చేస్తున్నప్పటికీ, తాలూకా ముస్తకరు అవసరాలనుమాత్రం అవి తీర్చజాలవు. ఇంతవరకు తాలూకా మొత్తంలో ఒకే ఒక స్కూలు బిల్డింగు కట్టబడడం చాలా విచారించవలసిన విషయం. ప్రజలే విధంగా ఇన్నాళ్ళు భరించగలిగినారో ఆశ్చర్యంగా ఉంది. విద్యావంతుల విద్యాభ్యాసానికి వారి తల్లిదండ్రులు మాత్రమే కాక స్కూళ్ళు, కాలేజీలను నడపడం ప్రభుత్వానికి ప్రజలు కూడా తోడ్పడ్డారు గనుక, నేటి విద్యావంతులపైన ప్రత్యేకమైన భాధ్యత ఉన్నది. వారు తమతోటి సోదరులను కూడా తమవలె విద్యావంతులను చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది."

పార్లమెంటు సభ్యులైన శ్రీ యస్. చెన్నారెడ్డిగారు కూడా ఉపన్యసించుతూ స్వాతంత్ర్యానంతరం భారత దేశం బహుముఖంగా సాధించిన విజయాలను పేర్కొన్నారు. నాటి కార్యక్రమం స్థానికక్లబ్బులో ఏర్పాటుచేయబడిన సహపంక్తి భోజనంలో ముగిసింది.

తలకాయలులేని శవాలు

ఆగ్రా, జూన్ 17

ఒక అరవైనంవత్సరాల స్త్రీ మరో యిద్దరు 12 సంవత్సరాలవయస్సుగల బాలికల శవాలు జైల్‌పూరా పోలీసు స్టేషన్ ప్రాంతములోగల ఒకఅరణ్యంలోదొరికాయి. ఈ శవాలకు తలకాయలు విడదీయబడ్డాయి ఈ తలకాయలు దొరకలేదు.

ఈ శవాలు ఎటాహ ఆసుపత్రికి పోస్టుమార్టంకొరకు తీసుకెళ్ళబడ్డాయి.

మహిళలకు విజ్ఞప్తి

శ్రీమతి సంగెం లక్ష్మీబాయి గారిచే

హయిద్రాబాద్, జూన్ 17

సంఘ సౌఖ్యం, ఆర్థిక శ్రేయస్సు ఎక్కువగా మహిళలు ప్రజాజీవితంలో నిర్వహించే భూమికపైన ఆధారపడి ఉంటవి. గృహిణి గృహ సామ్రాజ్యానికి రాజ్ఞివంటిది. గృహవ్యవస్థను నిర్వహించే భారము వహించేది గృహిణి. గృహ భారాన్ని వహించడమే గాక సాంఘిక అభ్యున్నతికి కృషి చేయగల శక్తి స్త్రీమతలుకూడా మహిళా మణులలో ఉన్నవి. తమ సమయాన్ని సద్వినియోగంచేసే సంఘానికి శ్రేయస్కరమైనటువంటి నిర్మాణాత్మక కార్యకలాపాలలో పాల్గొనడం వాంఛనీయం. మహిళలు నిర్మాణ కలాపాలకు పూనుకోవడంవల్ల జాతి జీవితం బాగుపడగలదు.

అందరూ మనదేశంయొక్క సాంఘిక శ్రేయస్సును గురించి ఆలోచించవలెనని నేను సోదరీమణులను కోరుచున్నాను. ఎంతోమంది స్త్రీలు అమూల్యమైన సమయాన్ని నిష్ప్రయోజనకరమైన కబుర్ల కాలక్షేపంతో వ్యయమొనరించుచున్నారు. సరియైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహాలుఉంటే వారెంతపనైనా చేయగలరు. ఉదాహరణకు-కుట్టుపని, అల్లిక, చిత్రకళ, లేసు పని ఇంకా ఇతరకాలఎన్నో చేతి పనులు తమ తీరిక సమయాల్లో స్త్రీలు చేయవచ్చును. ఇవి కేవలం స్వచ్ఛందంగా చేయవలసినపనులే అయినప్పటికి చాలామంది బుద్ధిశక్తిగల స్త్రీలకు ఈపనులలో కొంత మార్గదర్శకత్వం అవసరమై ఉంటుంది.

ప్రతివార్డు నుంచి ఇంటింటా ఈ నిర్మాణాత్మక కార్యక్రమాన్ని కొనసాగచేయడానికి కొందరు సోదరీమణులు ముందుకువస్తే నేనంతో సంతోషించగలను.

ముందు వీరు నిర్మాణాత్మక కార్యక్రమశిక్షణ పొందవలసిఉంటుంది. ఆ తరువాత వీరు మిగతా సోదరీమణులకు సాంఘిక ఆర్థిక అభ్యున్నతిని సాధించే మార్గంలో మార్గదర్శకత్వం వహించగలుగుతారు.

మహిళల సాంఘిక కార్యక్రమానికి ప్రభుత్వంకూడా సహకార, ప్రోత్సాహాల నివ్వకలదు.

మనదేశం సర్వతోముఖంగా అభివృద్ధి సాధించాలంటే, ఈకార్యక్రమం నిర్వహింపబడుట చాలా అవసరమై ఉంటుంది. ముఖ్యమైన ఈవిషయం పట్ల అంతా తగుశ్రద్ధతీసుకొని కార్యక్రమం జయప్రదం కావడానికిమార్గాలను ఆలోచిస్తారని, అందుకు అంతా హృదయపూర్వకంగా తోడ్పడగలరని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఫసల్ వాడి

సంగారెడ్డి తాలూకాలోని ఫసల్ వాడీ గ్రామంలో సాంఘిక సేవా కార్యక్రమం సందర్భంలో అధికారులు, అనధికారులు ఐదవర్యాలీ 1954 జూన్ 19వ తేదీ సాయంత్రం 6గంటలకు జరుగుతుంది.

తెలంగాణకాంగ్రెస్ ప్రతినిధులు

వరంగల్ నుండి మరో సమావేశాని కభ్యర్థన చేరిందన్నవార్త ఖండన

హైద్రాబాద్, జూన్ 17

తెలంగాణ భవిష్యత్తునుగూర్చి తెల్పుకోడానికి తెలంగాణ ప్రతినిధులందరితో కూడిన మరో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని వరంగల్ కాంగ్రెస్ వాదులు పి. సి. సి. అధ్యక్షుని కోరినట్లు వెల్వడిన వార్త సరికాదని హైద్రాబాద్ పి. సి. సి. కార్యాలయంనుండి ప్రకటింప బడింది.

విభిన్నాభిప్రాయాలను వివరించే ప్రజాస్వామ్య నిర్ణయాలు పి. సి. సి. కార్యవర్గంచే పరిశీలింపబడి సప్లిమెంటరీ మెమోరాండం తయారుచేయబడిందని ఒక ప్రతినిధి తెలిపారు.

కుట్టు యంత్రాల పరిశ్రమకు ప్రభుత్వ రక్షణ

టారిఫ్ సంఘం విచారణ ప్రారంభం

బొంబాయి, జూన్ 17

"గత 7 సంవత్సరాలలోను కుట్టు యంత్రాలు పరిశ్రమ ప్రశంసనీయమైన అభివృద్ధిని సాధించినప్పటికీ అంతర్జాతీయ ప్రమాణాలతో తులతూగేటట్లు చేయడానికి ఎంతోకృషిజరగాలి. కుట్టు యంత్రం నిత్యమూ ఉపయోగపడే వస్తువు కాబట్టి మారుమూలల గ్రామాలకుకూడ అది వ్యాపించేట్లు చేయవలసిన బాధ్యత వున్నది." అని టారిఫ్ కమీషన్ అధ్యక్షుడు శ్రీ యమ్. డి. భట్ ఈ పరిశ్రమకు రక్షణ కల్పించే విషయంలో విచారణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఒక ప్రకటన చేశారు. ఈ కార్యక్రమం బొంబాయిలోని టారిఫ్ కమీషన్ కార్యాలయంలో ప్రారంభమైనది. శ్రీ వి. యన్ అడార్కర్ శ్రీ వి. యన్. దాస్‌గుప్తాకూడ అందులో పాల్గొన్నారు. కుట్టు యంత్రాల పరిశ్రమకు చెందినవారు మనుషులు, ఎనుకటి వర్తకుల ప్రతినిధులు కూడ తమ సమస్యలకాకి హాజరైనారు.

ఈ పరిశ్రమకు ఇప్పటికి 7 సంవత్సరాలనుంచీ రక్షణ కల్పించబడుతున్నదనీ ఈ స్వల్పకాలంలోనే ప్రశంసనీయమైన అభివృద్ధి సాధించబడిందనీ, 1947లో 7,000 యంత్రాలు తయారుచేయు డి శే 1953 లో 64,134 యంత్రాలు తయారుచేయ బడ్డాయని ఆయన చెప్పారు. ఇప్పుడుదేశాన్ని 70 వేలనుంచి 11/2 లక్షల వరకు కుట్టు యంత్రాలు అవసరమని వచ్చిన విజ్ఞప్తులలో పేర్కొన బడిందనికూడ ఆయన చెప్పారు. దేశంలో తయారవుతున్న యంత్రాలు నాణ్యమైనవేనని ప్రభుత్వం వినియోగదార్లు ప్రశంసించారనీమరొక మూడు సంవత్సరాలపాటు రక్షణను పొడిగించాలని వారు కోరారని ఆయన అన్నారు. విచారణ ఇంకా సాగుతున్నది.

శివరాంపల్లి గ్రామసేవా కేంద్రానికి మరికొన్ని విరాళాలు

హయిద్రాబాద్, జూన్ 17

శివరాంపల్లి గ్రామసేవా సంఘ కార్యక్రమాల అభివృద్ధికి గానుమరికిందు గురు ఒక్కొక్కరు రు. 100 చొప్పున విరాళంగా యిచ్చారు.

ఈనెల చివరలోగా రు. 1000 లు వసూలు చేయబడాలి. ఇప్పటివరకు రు. 3,000దాక వసూలుచేయబడింది.

విరాళాలిచ్చినవారు:-

శ్రీయుతులు:- బద్రీనారాయణ రాట్టి, భగవాన్‌దాస్, బొలారం, వి. వి. రావున్, నరసింహ అయ్యంగార్, మంచంద్ గోయల్‌గార్లు.

(ఎ. ఎన్.ఎస్.)

ఖాదీ, గ్రామ చేనేత పరిశ్రమల అభివృద్ధి

న్యూఢిల్లీ, జూన్ 17

ఖాదీ, చేనేత, కుటీర పరిశ్రమలను అభివృద్ధిచేయడానికి ఇండియా ప్రభుత్వం రమ్యాలకు గ్రాంటులను మంజూరు చేసింది.

అఖిలభారత ఖాదీ, కుటీరపరిశ్రమల సంఘానికి 25 లక్షల రూపాయిల ఋణం మంజూరుచేయబడింది. ఖద్దరు గ్రామ విక్రయాలకు నూలును కొనడానికి ముడిపదార్థములు కొనడానికి వినియోగించుకుంటుంది.

దంపుడుబియ్యాన్ని తయారుచేయడానికి గాను అదే సంఘానికి 4,83,750 రూపాయల గ్రాంటు మంజూరు చేయబడింది. చేతికాగితపు పరిశ్రమనభివృద్ధి చేయడానికి ఆ సంఘానికి 1,70,000 రూపాయల ఋణం 1,47, 00 రూపాయిలు గ్రాంటు మంజూరుచేయబడ్డాయి.

నూనె పరిశ్రమనభివృద్ధిచేయడానికి 2,31,750 రూపాయిలు గ్రాంటు, 50,000 రూపాయిలు ఋణం మంజూరుచేయబడ్డాయి.

చేతి పనులు

ఇండియాలో కుటీర పరిశ్రమల ఉత్పత్తుల విక్రయాన్ని అమెరికాలో ప్రోత్సహించడానికి ఈ సంవత్సరము స్విట్జర్లాండులో జరుగు, బొమ్మలప్రదర్శనానికి, ఆటవస్తువులను కొనడానికి ప్యారిస్‌లోని ఇండియా రాయబారి కార్యాలయానికి గృహపరిశ్రమల ఉత్పత్తులను పంపడానికి కేంద్ర ప్రభుత్వం 31,651-5-6 మంజూరుచేసింది. చేనేత పరిశ్రమాభివృద్ధికి పంజాబుకు3,15,000 రూపాయిల ఋణం, 2,58,614 రూపాయిలగ్రాంటు, అస్సాంకు 2,93,750 రూపాయిల ఋణం, 55,000 రూపాయిలు గ్రాంటు మధ్యప్రదేశ్‌కు 37,500 రూపాయిలు ఋణం ఢిల్లీకి 6,687-8-0 ఋణం, 5,250 రూపాయిలగ్రాంటు మంజూరు చేయబడింది.

జాతీయ ప్రణాళికా ఋణం

శాసనసభ్యులకు శ్రీ బిందూ విజ్ఞప్తి

హైద్రాబాద్, జూన్ 17

ప్రజలకు జాతీయ ప్రణాళికఅప్పు యొక్క ఆధిక్యత తెలియ జేయడంలోను ప్రజలు కొద్దోగొప్పో దీనిక్రింద అప్పుగనిచ్చునట్లుగ లెజిస్లేటివ్ అసెంబ్లీ సభ్యులు వారైయినంత మట్టుకు ప్రయత్నించాలని శ్రీ డి. జి. బిందూ గారొక విజ్ఞప్తి చేశారు.

ప్రతి జిల్లాలోనూ నిర్మాణాత్మక కృషి ఎక్కువగా ఆయా ప్రాంతాల జాతీయ ప్రణాళికారుణాలకై యివ్వబడిన అప్పులపై ఆధారపడి వుంటుంది. ఈ ఋణాలకై ఏ విధమైన బలవంతం చేయబడదు. కాని ప్రజలనుండి ఋణాల సేకరణకై కృషినల్ప బడవలయుననికూడ వీరుచెప్పారు. అసెంబ్లీ సభ్యులు వికీభావంతో ఈ ఋణాల విషయంలో శ్రద్ధనుజూపి ప్రభుత్వం విజయసాధనకై తోడ్పడాలి. అని కూడ శ్రీ బిందూగారన్నారు.

ఈ విషయంపై ప్రతి రిజిస్లేటర్‌కు సర్క్యులర్ పంపబడింది. ఈ సర్క్యులర్‌లో ప్రధానసెక్రూచేసిన ఈ క్రింది విజ్ఞాపనకూడ ప్రచురించబడింది.

'ఈ ఋణం ప్రతి భారతీయునికి సంబంధించినది. నవభారత నిర్మాణం కోసరం తలపెట్టబడిన ఈ నూతన విధానంలో ప్రతివారికి ఆహ్వానము గలదు. ఎటువంటి భయంకర దెబ్బకైన కూలిపోకుండా తట్టుకోగల శక్తిని సంపాదించుకొనడానికిదియొక చక్కని మార్గము చూపగలదు.'

(ఎ-ఎన్-ఎస్)

సర్ రోనాల్డ్‌వాస్ స్మారకోపన్యాసం

హయిద్రాబాద్, జూన్ 17

హయిద్రాబాద్ సైన్స్ అసోసియేషన్ తరఫున సర్ రోనాల్డ్‌వాస్ స్మారక ఉపన్యాసం డా॥ కె. ఎన్. వాట్సేచే నిజాంకళాశాల సాలార్‌జంగ్ హాలులో జూన్ 21 వ తేదీన ఇవ్వబడును.

విషయం: మలేరియాపరిశోధనల్లో మానవతా విధానం.

రాష్ట్రచేనేత పరిశ్రమ

చేయూతకై శ్రీ నర్సయ్య పంతులుగారి విజ్ఞప్తి

హయిద్రాబాదు, జూన్ 17

కేంద్రప్రభుత్వం హయిద్రాబాద్‌లోని చేనేత పారిశ్రామికులకు, యితర రాష్ట్రంలోని పారిశ్రామికులకు సహాయము కల్పించినరీతిగా, సహాయము చేయాలని, శ్రీ జి నర్సయ్యగారు (హయిద్రాబాద్‌రాష్ట్ర చేనేత పారిశ్రామికుల కాంగ్రెసు, కార్యదర్శి) గారు విజ్ఞప్తిచేశారు.

హయిద్రాబాదురాష్ట్రంలోని చేనేత పారిశ్రామికులు చాల కనుకబడియున్నారు. వారికి ఎక్కువసహాయం చేయబడాలి. రాష్ట్రంలోనికుటీరపరిశ్రమలు పునర్వ్యవస్థీకరింపబడాలిఅనికూడ కార్యదర్శిగారు అన్నారు. 1953-54 లో రాష్ట్రానికి సెస్ ఫండ్ ప్రత్యేకించబడటంలోకూడ న్యాయం జరుగలేదని వీరన్నారు.

(ఎ. ఎన్. ఎస్)

రామతీర్థ

బ్రహ్మీ స్పెషల్ నెం॥ 1. తైలము

బట్టలలో తల వెంట్రుకలు మొలిపించును. జ్ఞాపకశక్తివృద్ధిచేయును. దృష్టికి సుఖనిద్రకు హామీ ఇచ్చును. నెరసిన వెంట్రుకలను నల్ల చేయును. వెంట్రుకలూడకుండఆపును అందరికి అన్నిఋతువులందు వుపయోగపడును.

వివిధ ఆనవాలుగల పటము మనియార్డరుద్వారా 1-8-0 పంపిన పంపబడును. రు. 8-8-0 పెద్దసీసా రు. 2-0-0 చిన్నసీసా (అగ్నిచోట్ల దొరుకును.)

రామతీర్థ యోగాశ్రమము, దాదర్ (సెంట్రల్ రైల్వే) స్టేషన్ బాంబె నెం. 14.

7 వ సంయుక్త వారం

బసంత్ పిక్చర్స్ వారి

అలిబాబ

మరియు

నలుబది దొంగలు

స్టేట్ టాకీస్ నయాపూల్. దిల్షాద్ టాకీస్ హయిద్రాబాదు.

నేడు 3 ఆటలు: 3-30, 6—30, 9—30 గం॥

(మరియు అదాయకరము కూడ... ప్రతి బిళ్ల ఎంతో కాలము వచ్చును!)

అది మంచి సబ్బు అని మీకు నిశ్చయముగ తెలుసు. ఎందుకంటె అది టాటా తయారు.

TATA PRODUCT

ఇండియా పెట్టుబడితో, ఇండియా నిర్వహణతో, ఇండియాలోనే తయారవుతున్నది.

శ్రీ ఎ. ఎస్. ఎస్. తరియార్‌ఖాన్ గారి టాటా స్పోర్ట్స్ రెవ్యూ ప్రతి మంగళవారము, లక్ష్మీవారము, శనివారముల రాత్రి 9 గంటలకు రేడియో సిలోన్‌లో వినండి

TG.6773

అశేష ప్రజా ... వెల్లువల తాపు.

మనోహర పిక్చర్స్ వారి

6 వ వారం రాయల్... క్రిష్ణ హైద్రాబాదు (హిందీ) 3-30, 6-30, 9-30

మనోహర (తెలుగు)

3 వ వారం ప్యారడైస్ సికింద్రాబాదు (తెలుగు) 2-30, 6-15, 9-45

పూర్ణారిలీజ్. (హిందీ

నేడె 3-30 గం॥ గొప్ప విడుదల.

ఆంధ్రదేశమందంతట ఏకగ్రీవంగా పొగడబడిన చిత్రం.

సంతోషకరమైనది, ఆనందకరమైనది.

ప్రకాశ్ పిక్చర్స్ వారి కానుక.

బాలానందం

(తెలుగు)

సంగీతము సుఖాంతనాటకమందు

అభిరుచి యున్నయెడల మీరు అనేక పర్యాయములు

చూస్తారు.

"బాలానందం"

(తెలుగు)

1953 సం॥ మరియు రాబోవు సంవత్సరములలో కేల

గొప్ప ప్రజా రమ్యమైన చిత్రం.

'బాలానందం'

(తెలుగు)

గొప్ప సంగీతము, సంతోషము, ఆనందంతో చెప్పబడిన

మూడు చిత్రమైన గాథలు.

బూరెల మూకుడు కొంటె కిష్టయ్య రాజయోగం.

బడికి పొయ్యే పిల్లలచే నటించబడినది.

మీ కుటుంబములో ప్రతి వ్యక్తి చూడవలసిన చిత్రం.

సాగర్ హైద్రాబాద్
చిత్ర సికింద్రాబాద్

రేపు 3 ఆటలు: 3-0, 6-15, 9-30 గం॥

మార్కండేయ — వరంగల్
రమేశ్ — నిజామాబాదు
సుందర్ — ఖమ్మంమెట్టు
రమాటాకీస్ — కొత్తగూడెం
రోజ్ — కరీంనగర్
రాధాక్రిష్ణ — మహబూబ్‌నగర్
జవహర్ — జగిత్యాల్
క్రిష్ణ — సూర్యాపేట
శాంత్ మహల్ తాండూర్.

చమ్రియా రిలీజ్.

అమెరికాలో అందరూ కష్టించి పనిచేస్తారు

ఎఫ్. ఎం. స్టైర్న్ వివరణ

న్యూయార్క్, జూన్ 16

అమెరికాలో కష్టించి పనిచేసే దెవరూ? దాదాపు అందరూను 'అని ఎఫ్. ఎమ్. స్టైర్న్ ఇందుకు సమాధానం చెపుతున్నారు.

'అమెరికాలో తీరికగా కాలం గడిపేవారిని బట్టి సోమరిపోతులనివారి బంధుమిత్రులు కూడా ఎద్దేవాచేస్తూ వుంటారు' అని స్టైర్న్ వర్గరహితమైన పెట్టుబడి విధానం అనే తన గ్రంథంలో వ్రాశారు.

అంతేగాక న్యాయసమ్మతమైన పనులను చేయడానికి ప్రతివారూ అంగీకరిస్తారు. ఇవి గౌరవ ప్రదమైన పనులు. అవి అగౌరవ ప్రదమైనపనులు అంటూ అక్కడేమీ వర్గీకరించబడలేదు. ప్రతి పనీ గౌరవప్రదమైనదనే వారు భావిస్తారు. ఇందుకు ఉదాహరణగా, నీటి గొట్టాలు బాగుచేసే ఒక పనివానిని గురించి స్టైర్న్ తన గ్రంథంలో వ్రాశారు. అతడు స్టైర్న్ ఇంట్లో పని చేస్తూ వుండేవాడు. అంతకు పూర్వం అతడికి ఒక స్వంత కార్ఖానా వుండేదట చాలామంది పనివాళ్ళు అతడివద్ద పనిచేసేవాళ్ళుట. కాని, మారిన పరిస్థితులలోకూడా ఈ విషయాన్ని చెప్పడానికి అతడేమీచిన్నబుచ్చుకునేవాడు కాదు. స్టైర్న్ ఇంట్లో పొయ్యిగొట్టాలు అమర్చినవ్యక్తి చరిత్ర మరీ విచిత్రమయింది. మతగురువుగావాలనేఉద్దేశంతో చదువుకున్నాడు. తరువాత కొంతకాలం స్టాక్ బ్రోకర్‌గా పని చేశాడు.

అన్ని ఉద్యోగాలు మంచివేనని అమెరికనులు భావిస్తారు. ఒక ఉద్యోగంమాని మరొక ఉద్యోగంలో చేరిన వ్యక్తు జరుగబోయే గౌరవహాని ఏమీ లేదని వారి విశ్వాసం.

అయితే, ప్రతిరోజూ కష్టపడి పని చేసేమీదట కాస్త సంతోషాన్ని అనుభవించలేనంతగా అమెరికాలోని కార్మికులు అలసటచెంది వుంటారా? అలా ఎంతమాత్రం అలసటచెందివుండరని స్టైర్న్ తన గ్రంథంలో వ్రాశారు. అంతేకాక, అమెరికాలో కార్మికులకు కావలసినంత విశ్రాంతి వుంటుందని తెలియజేశారు. పెట్టుబడిదారీ వర్గం విశ్రాంతిగా సుఖంఅనుభవించాలంటే కార్మికులు బానిసల్లాగా బ్రతకవలసి వుంటుందని కారల్ మార్క్స్ ప్రతిపాదించిన సిద్ధాంతం తప్పుఅని అమెరికా కార్మికులు అనుక్షణం రుజువు చేస్తూ వచ్చారనికూడా స్టైర్న్ తెలియజేశారు.

పనిచేయవలసిన కాలం తక్కువగా వుండినట్లయితే కార్మికులు చురుకుగా చాలా సునిశితంగా పనిచేస్తారనీఉత్తమ యంత్రాలతో ఎక్కువపని చేయగలుగుతారనీ అమెరికాలోని పారిశ్రామికవేత్తలు గ్రహించారు. ఇలా తక్కువ కాలం కార్మికులచేత పనిచేయించడం వల్ల ఇంకా నాణ్యమైన వస్తువులు ఉత్పత్తి కావడం, ఆ వస్తూత్పత్తి ఎక్కువగా వుండడముకూడా జరుగుతున్నది.

'లిటిల్ గోల్డెన్ అమెరికా' అనే గ్రంథాన్ని వ్రాసే ఉద్దేశంతో ఇద్దరు రష్యన్ రచయితలు 1936లో అమెరికా వెళ్ళారు. అయితే, అమెరికాను గురించి మంచిగా వ్రాయాలనే ఉద్దేశంతో వారు అమెరికాను సందర్శించలేదు. అయినప్పటికీ 'మానవ గౌరవాన్ని ఇనుమడింపజేసే' సాంఘిక న్యాయం అక్కడ వెల్లివిరవడానికి 'ప్రజాస్వామ్యం అనే అద్భుత విశేషమే' కారణం అని వారు అంగీకరించక తప్పిందికాదు.

అమెరికన్ కార్మికుడు తన తీరిక సమయాన్ని సముద్రపు ఒడ్డులో, గోల్ఫ్ ఆడుకుంటూనో, పిక్‌నిక్ జరుపుకుంటూనో, బంతి ఆటలు ఆడుకుంటూనో ఇంటివద్ద పనిపాటలుచేసుకుంటూనో, విశ్రాంతి తీసుకుంటూనో హాయిగా గడుపుతాడు. ఇందువల్ల కార్మికుల విశ్రాంతికి కావలసిన సాధన సామగ్రిని చేకూర్చడానికిగాను మరికొన్ని పరిశ్రమలు ఉత్పత్తి జరుపుతున్నాయి.

టెలివిజన్‌సెట్ల ఉత్పత్తి బ్రహ్మాండంగా ఈ నాడు జరుగుతూ వుండడానికి కారణం, టెలివిజన్ కార్యక్రమాలను తిలకించతగ్గ తీరుబడి, ఆర్థికస్తోమత కార్మికుల కుండడమే. సినిమా పరిశ్రమ విషయంలోనూడా ఇంతే. ఫిలిములను చూడడానికి తీరుబడి వాటిని తరుచు చూడడానికి కావలసిన ఆర్థికస్తోమత అమెరికా ప్రజలకుంది.

ఆట్టుస్థలాల అభివృద్ధికై కృషి

అవసరమని శ్రీ గోపాలరావు ఎక్బోటే

సికింద్రాబాద్, జూన్ 17

దేశాన్ని పటిష్టం చేయాలని గాని, దేశాన్ని శక్తివంతంగా రూపొందించాలనిగాని అభిప్రాయం మనకున్నట్లయితే, దేశంలోని ప్రతిపౌరుడు ఆరోగ్యవంతుడుగా నుండునట్లు చూడబడాలి. పట్టిక ప్రజారాజ్యాలు నైతిక బలాన్ని కల్గియున్నాయి. ఇటువంటి బలం ఇండియాకు కొరతగావడంవల్ల ప్రతిపౌరుణ్ణి ఆరోగ్యవంతుడుగా అనేక ఆరోగ్య సంఘాలద్వారా చూడవలసిన బాధ్యత వున్నది" అని విద్యాశాఖా మంత్రి శ్రీ గోపాల్‌రావ్ ఎక్బోటే గారు చెప్పారు. వీరు యాకుత్‌పురాలో ఒక మునిసిపల్ ఆటస్థలానికి ప్రారంభోత్సవం చేస్తూ పైపేర్కొనిన రీతి వివరించారు.

ప్రజల యొక్క ఆరోగ్య రక్షణ అతిముఖ్యం. యువకుల ఆరోగ్యానికై విద్యాసంస్థలు తదితరఆరోగ్యవిషయిక సంస్థలు పాటుబడడంద్వారా దేశానికి బలంచేకూర్చాలిఅనికూడా వీరన్నారు.

క్రీడారంగంమూలంగా పొందదగు లాభాలను గురించి మాట్లాడుతూ ఇంకా యిలాగన్నారు: "ఏడు పాఠశాలలు మాత్రం (ఎయిడెడ్ స్కూల్స్) క్రీడలకుగాను స్థలాల్ని కల్గియుండెను. హైద్రాబాద్‌లోని మిగిలిన పాఠశాలలకు ఆటస్థలాలు ప్రత్యేకింపబడలేదు. ఈ కొరతవల్ల మన యువకులను లాభదాయకునిగా ఆటలకు ప్రోత్సాహపరచడం సహజమే అయినది. మన కార్పొరేషన్‌కు ఆధిపత్యంక్రింద యిప్పుడు 18 ఆటస్థలాలున్నాయి. కాని అవసరాన్ని బట్టిమాత్రే యిచాలినంతగా లేదు. ఈ కొరతమూలంగా ప్రభుత్వం వీటి అభివృద్ధికైచర్యలైకొన బూనింది. దీనిఫలితంగా హైదరాబాద్‌లో ప్రభుత్వంక్రిందనున్న 18 మైదానాలదాకా క్రీడారంగాలకై ప్రత్యేకించ బడగలదు.

ఆర్థికంగా శక్తికలిగివుంటే ప్రభుత్వంవీలైనంతవరకు యీ క్రీడారంగాల అభివృద్ధికై శక్తివంతన లేకుండా ప్రయత్నిస్తుంది. ఈ మైదానాలు చాలామట్టుకువివిధప్రాంతాలకు ప్రత్యేకింపబడ్డాయి. ఇవేకు కొన్ని మాత్రం పాఠశాలలకు పరిమితాన్ని యువకులకు ప్రత్యేకింప బడ్డుంది. ఈ క్రీడారంగాల అభివృద్ధిరాష్ట్రంమొత్తం మీద జేయబడ్డుంది. ఈ విషయంలో మైదానాలను క్రీడారంగాలుగా ఏర్పరచవలసిందిగా పురపాలక సంఘాలను కోరడం జరిగింది. దీనికి నేను సంతోషిస్తున్నాను. ఈ పుణ్యకుంద్వారా ఆటస్థలాలేగాక, వివిధ ఉద్యానవనాలు కూడా స్థాపింప బడినవి. ప్రభుత్వం ఒక ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్స్పెక్టర్‌ను కూడ నియమించింది. ఈయన అజమాయిషీక్రింద ఒకసంఘం వుంటుంది. ఆటలఅభివృద్ధిలోనికి తేబడుతున్నాయి. పాఠశాలలో ఆటలపోటీలు ప్రవేశ పెట్టబడినవి. ఇందులో విద్యార్థి, విద్యార్థినులు ఉత్సాహంతన బరుస్తున్నారు.

పబ్లిక్ గార్డెన్సులో పిల్లలకుగాను ప్రత్యేకించబడిన ఆటస్థలము చాలమందిని ఆకర్షించినది. క్రీడారంగశాఖవారు వాటన్నిటి అభివృద్ధి చర్యల గైకొంటున్నారు."

తన ప్రసంగాన్ని ముగిస్తూ మంత్రిగారు "ప్రజా సహకారంతో చక్కటి క్రీడారంగాభివృద్ధి కొనసాగగలదు. రాష్ట్రమంతటిలోను యిదిసాధ్యము," అనికూడ వారన్నారు.

కార్పొరేషన్ సభ్యులకును, కమీషనర్ గారికిని, ఒక క్రొత్త ఆటస్థలము స్థాపించినందులకు అభినందనలను తెలుపుతూ, కార్పొరేషన్‌వారు యింకా ఈ విషయంలో ఎన్నో అభివృద్ధులు తెస్తారని మంత్రిగారాశించారు.

(ఎ. ఎన్. ఎస్)

స్పీకర్ల సమావేశం సంపూర్తి

శ్రీనగర్, జూన్ 7

స్పీకర్ల సమావేశం మూడు రోజుల చర్చల అనంతరం నిన్న ముగిసింది. వచ్చే సమావేశం 1954 లో సౌరాష్ట్రలో జరుగుతుంది.

పార్లమెంటు స్పీకర్ శ్రీ మవలంకర్ విలేఖరులతో మాట్లాడుతూ యీ సమావేశం భారతదేశైక్యతను పరిపోషించేందుకుపయుక్తం కాగలదనీయీ స్పీకర్ల వ్యవస్థ అధికార బలయుతమైన వ్యవస్థ కాగలదనీ ఆశించారు.

సాంకేతిక శిక్షణావకాశాలు

సశ్చిమ ప్రాంతీయ సంఘం పరిశీలన

బొంబాయి, జూన్ 17

అఖిలభారత సాంకేతిక విద్యాసంఘం సిఫారసు ననుసరించి ఇండియా ప్రభుత్వం నియమించిన పశ్చిమ ప్రాంతీయ సంఘం జూన్ 15వ తేదీసాయింత్రం 3-30 గంటలకు బొంబాయిలోని మెస్సర్సు టాటా ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీ భవనంలో సమావేశమవుతున్నారు. ఆ సమావేశానికి శ్రీ ఎ. డి. శ్రాఫ్ అధ్యక్షత వహిస్తారు.

సాంకేతిక శిక్షణ కేంద్రాలకు పారిశ్రామిక రంగాలమధ్య సామరస్యాన్ని పెంపొందించడానికి సాంకేతిక శిక్షణ కేంద్రాలలో ప్రత్యక్ష శిక్షణ సౌకర్యాలను కల్గించడంలో రాష్ట్ర ప్రభుత్వాలకు తోడ్పడడానికి ఈ సంఘం నియమించ బడింది.

ఇంజినీరింగు, తదితర సాంకేతిక విషయాలలోడిగ్రీ, డిప్లొమాకోర్సులను నిర్వహించే విషయం, ఉద్యోగాలు చేసుకొనుట అట్టి శిక్షణ పొందే అవకాశాలు కల్పించే విషయం, పంచవర్ష ప్రణాళికలోను సాంకేతికవిద్యాభివృద్ధికి తీసుకోవలసిన చర్యల విషయం ఆ సమావేశంలో చర్చించ బడతాయి.

కంటిపాపలు తీసి తిరిగిదృష్టి ప్రసాదం

భారతీయ బాలునికి అమెరికాలో ఉచితంగా కళ్ళ ఆపరేషన్

న్యూయార్క్, జూన్ 17

పదహారు సంవత్సరాల కుట్టివాడొకడు కళ్ళ ఆపరేషన్ చేయించుకొనడం కోసం ఇండియానుంచి కతళనినారంనాడు న్యూయార్క్ వచ్చాడు. ఇతడి కళ్ళలోని పాప (కార్నియా) లను తీసివేసి వాటిస్థానంలో కొత్తపాపలను అమర్చ వలసి వుంది. ఇదిచాలా సున్నితమైనఆపరేషన్. ఈఆపరేషన్ వల్ల అతడికంటి చూపు తిరిగిరావచ్చు. ఈ ఆపరేషన్ ఉచితంగా చేయబడుతుంది.

సెంట్ విన్సెంట్స్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ రామోక్ కాస్ట్రోవీజో ఈ ఆపరేషన్ జరుపడానికి ఒప్పుకున్నారు. ఈ ఆపరేషన్ సందర్భంలో కొత్తగా ఏర్పాటు చేయవలసిన కంటి పాపలను న్యూయార్క్ నగరపు కంటి పాపల బ్యాంకువారిస్తారు.

ఈఆపరేషన్ చేయించుకుంటున్న కుట్టివాడిపేరు డెంజిల్ మేయర్స్, ఇతడు మధ్యప్రదేశ్‌లోని జబ్బల్పూర్ నివాసి. చిన్నప్పటినుంచీ కూడాఇతడు కంటి పాపలకు వచ్చిన వ్యాధిలో బాధపడుతూ వుండేవాడు. దానితో అతడి చూపు బాగా దెబ్బతిన్నది. "ఇన్నాళ్ళూ కంటిచూపు మనకమనకగానుంచులోనుంచి చూస్తున్నట్లున్నది" అని ఆ కుట్టివాడు తన కంటి చూపును గురించి చెప్పుకున్నాడు.

అయితే, ఆపరేషన్ జరిగిన ఆరు మాసాల వరకూ కూడా ఈ కుట్టివాడికి చికిత్స చేయవలసి వుంటుంది.

ఏకగ్రీవంగా పి.సి.సి. అధ్యక్షుని నిర్ణయం

ఈవారంలోనే ప్రదేశ్ కాంగ్రెసు నాయకుల సమావేశం

హైద్రాబాద్, జూన్ 17

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ఏకగ్రీవ నిర్ణయానికి దోహదం చేయడానికిగాను ఈవారంలో పి. సి. సి. నాయకుల సమావేశం గాంధీభవనంలో ఏర్పాటు చేయబడుతుందని కాంగ్రెసు పార్టీ ప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

ఇంతవరకు ఈ అధ్యక్షపదవినిమహారాష్ట్రులు, ఆంధ్రులు అలంకరించారు. గనుక ఈసారి ఆ అవకాశం కర్ణాటకునికి కలుగజేయాలని పేర్కొని, ఈ పదవికి శ్రీ మల్లప్ప కౌలూరు పేరును శ్రీ రంగారెడ్డిగారు మున్నగు పి.సి.సి. కార్యవర్గ సమావేశంలో సూచించడం పాఠకులకు విదితమే.

శ్రీ మల్లప్ప కౌలూరు ఎన్నికయ్యే అవకాశాలు నూటికి నూరుపాళ్ళు ఉన్నవనీ, అయినా పోటీజరిగే అవకాశాలను నిరోధించడానికి తాము యింకా కృషిచేస్తుంటామని ఆప్రతినిధి అన్నారు.

కాని పోటీ జరపడం తథ్యమని కాంగ్రెసులోని మరో వర్గంద్వారా తెలుస్తున్నది.

వాడేళ్ళు వ్యాపారులు

గుబ్బాబుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

(కల్దారు రేట్లు)

హైద్రాబాద్ 17-6-1954

120 కేజీల వల్లాఒక్కంటికి

పప్పు	120-0-0 145-0-0
పెసళ్ళు	24-0-0 26-0-0
శెనగ బియ్యం	41-8-0 42-4-0
గొట్టి బియ్యం	40-0-0 40-4-0
నెంబర్లు	44-4-0 48-8-0
సాంబర్లు	53-0-0 57-0-0
మాకలు	28-0-0 36-0-0
గోధుమలు	53-0-0 54-8-0
కందులు పెద్దవి	23-0-0 25-0-0
కందులు చిన్నవి	21-9-0 21-12-0
మినుములు	33-0-0 30-0-0
లంకలు	24-0-0 24-8-0
సెనగలు	28-10-0 29-5-0
ఉలువలు	21-8-0 21-12-0
బెల్లం	48-0-0 53-0-0
బెల్లజొన్నలు	30-0-0 33-8-0
మిరపకాయలు	270-0-0 300-0-0
ఉల్లిగడ్డ	11-8-0 12-12-0
చింతపండు	85-0-0 130-0-0
కుసుమలు	29-8-0 33-0-0
శెల్లకుప్పులు	80-0-0 95-0-0
ఇలాతివలుకుచిన్నది	47-0-0 47-8-0

(నంచి 1 కి)

ఆముదాలు	38-0-0 39-0-0
పెద్ద కందిపప్పు	33 0-0 34-0-0
చిన్న కందిపప్పు	30-0-0 29-8-0
సెనగపప్పు	38-0-0
పెసరపప్పు	36-0-0 35-8-0
మినుపపప్పు	55-0-0 54-0-0
లంకపిండి	33-0-0 34-0-0

16 కేజీల మణుము

ధనియాలు	7-0-0 8-0-0
ఆవాలు సన్నవి	8-4-0
,, డొడ్డువి	7-4-0 7-0-0
మెంతులు	7-8-0 8-0-0
కోమ	4-8-0 5-0-0

40 కేజీల మణుము

నెయ్యి	120-0-0 130-0-0

ఈ ప్రకారము ఈరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టినసర్కులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

బొంబాయి హోల్సేల్ రేటు

	బొంబాయి జూన్ 17
బంగారంతులు 1 కి	82-12-0
వెండి తులు 100 కి	151-3-0
నవరసు	57-12-0

న్యూయార్కు ప్రత్తి

	న్యూయార్కు, జూన్ 17
పారంభం	34.20
ముగింపు	34.20

రాణీగేటులో సైనిక విన్యాసాలు

రాణిగెట్, జూన్ 17

రాణిగెట్ సైనిక కేంద్రంలో 14వ తేదీన 600 మంది.

కుమాలో పటాలానికి చెందిన 600 మంది ఆఫీసర్లు సైనికులు ఈస్టర్న్ కమాండ్ సర్వసేనాని లెఫ్టినెంట్ జనరల్ శాంతసింగ్ తిలకిస్తూ ఉండగా నేత్రపర్వంగా సైనిక విన్యాసాలు జరిపారు. హిమాలయ పర్వతావృతమై ప్రకృతి సౌందర్యానికి, పుట్టినిల్లయిన సైనిక కేంద్రంలో ఇటీవల ఎన్నడూ ఇంత వైభవోపేతముగా సైనిక విన్యాసాలు జరుగలేదు.

ఈ సైనిక విన్యాసాలలో తొమ్మిదిమంది ఆఫీసర్లు 16మంది జూనియర్ కమిషను ఆఫీసర్లు, 615 మంది ఇతర సైనికోద్యోగులు పాల్గొన్నారు. వీరికి లెఫ్టినెంట్ కర్నల్ ఎన్. కె. నిన్హా, నాయకత్వం వహించారు.

మొన్న శనివారంనాడు లెఫ్టినెంట్ జనరల్ శాంతసింగు అజమాయిషీ పని మీద రాణిగెట్ సైనికకేంద్రానికివచ్చారు. ఈ సందర్భంలో ఆయన ఉత్తర ప్రదేశ్‌లో 5 వందల మంది ఎన్. సి. సి. కేడెట్లు నిర్వహిస్తున్న సంఘసేవా కేంద్రాన్ని కూడా సందర్శించారు. కంటోన్మెంటు బోర్డు ప్రత్యేక సమావేశానికి అధ్యక్షతవహించారు. కుమాన్ రెజిమెంటు ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు.

రాణీగేట్‌కు వచ్చే ముందు ఆయన లేన్సడౌనులోని గర్వాల్ రైఫుల్స్ రెజిమెంటు సెంటర్, జెరైల్లీలో సైనిక కేంద్రాన్ని సందర్శించారు. కుమాన్ రెజిమెంటు సైనిక వందనాన్ని స్వీకరించి రాణీగేట్‌నుంచి బయలుదేరి వెళ్ళారు.

శివరాంపల్లిలో బాటసారులకు సౌకర్యాలు

హయిద్రాబాద్, జూన్ 17

1000 గ్యాలనుల నీరు పట్టే ఒక తొట్టి శివరాంపల్లిగ్రామ సేవాకేంద్రం బాటి ప్రక్కన నిర్మింప బడాలని తీర్మానించ బడింది. దీనికొక నీటిగొట్టమును ఏర్పాటు చేయుటద్వారా అక్కడి గ్రామస్తులకు, పశువులకు త్రాగు నీటి సౌకర్యమేర్పరచ బడగలదు.

ఈ నిర్మాణముతో, ప్రక్కనే ఒక విశ్రాంతి మందిరమునుగూడ నిర్మించుటకు తీర్మానించ బడినది. మార్గస్తుల సేద తీర్చుటకును, త్రోవను చూపు బండ్లవారికి మార్గసూచనమనవండుకొనుటకును యిక్కడ వసతి ఏర్పడును.

శ్రీమతి సంతోష్‌కుమారి రఘునాథ్ మల్ సంస్థ్వి గారు రు. 1,000/- విశ్రాంతి మందిర నిర్మాణానికిగాను విరాళం యిచ్చారు. శ్రీ ఉషాక్‌లాల్ కదాకియాగారు 300 అడుగులు నీటి గొట్టాన్ని విరాళంగా యిచ్చారు.

(ఎ. ఎన్. ఎస్)

శ్రీపురంవద్ద అరణ్యాల్లో దొరికిన గణేశ విగ్రహం

కొత్తగూడెం, జూన్ 17

శ్రీపురానికి 4 మైళ్ళదూరంలోగల ఒకఅరణ్యంలోనల్లరాతిలో చెక్కబడిన గణేశవిగ్రహం మే 30వ తేదీన కొత్తగూడెం కాలరీల భారతశాఖ్లు గైడ్ల దళానికి దొరికింది.

ఈ విగ్రహము 4 అంగుళాల ఎత్తుంది. ఇది 11వ శతాబ్దానికి సంబంధించిందని భావించ బడుతున్నది

వేలంపాట.

సికిందరాబాదు రైల్వేస్టేషన్‌కు ఎదురుగా అబ్దుల్ నబి వీధిలో అక్బరి కాంపౌండ్ వెనుక అన్ని వసతులు నీటి నల్లాగల ఆరు గదుల పెంకుటిలు ఆదివారం 20-6-1954 తేది ఉదయం 9-0 గంటలకు వేలం వేయబడును.

మెజెస్టిక్ ఆక్షనీర్స్
మోజంజాహి మార్కెట్.

ది సిర్‌పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్

విశ్వభవన్, హిమాయత్ నగర్, హైద్రాబాదు.

ప్రకటన

ఈ కంపెని ఆర్టికిల్స్ ఆఫ్ అసోసియేషన్ యొక్క 43 వ ఆర్టికిల్ ననుసరించి, 1954 సం॥ మే 31 వ తేదీనగాని లేక అంతకుముందుగాని కాల్ పైకము చెల్లించని షేర్లు, 1954 సం॥ మార్చి 4 వ తేదీన ప్రసారంపబడిన నె॥ రు డైరెక్టర్ల తీర్మానము ప్రకారము 1-6-1954 తేదీన రద్దు కాబడినవి.

బోర్డువారి అనుజ్ఞప్రకారం

ది సిర్‌పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్

కె. మురియన్.

ది సర్ సిల్క్ లిమిటెడ్

విశ్వభవన్, హిమాయత్‌నగర్, హైద్రాబాదు.

ప్రకటన

ఈ కంపెని ఆర్టికిల్స్ ఆఫ్ అసోసియేషన్ యొక్క 49 వ ఆర్టికిల్ ననుసరించి 1954 సం॥ మే 31 వ తేదీనగాని లేక అంతకుముందుగాని కాల్ పైకము చెల్లించనిషేర్లు 12-12-1953 తేది ప్రసారంపబడిన నె 7 వ తీర్మానము మరియు 1-3-1954 తేదీన నె 8 వ తీర్మానము ప్రకారము 1 6-1954 తేదీన రద్దుకాబడినవి.

పైకము చెల్లించని షేర్‌హోల్డర్స్ అందరికి యిందుమూలముగా తెలియచేయడమేమనగా 1-6-1954 తేదీన జరిగిన డైరెక్టర్ల మీటింగులో రద్దు చేయబడిన షేర్లపైకము 31-7-1954 తేదీన గాని లేక అంతకుముందుగాని చెల్లించినయెడల.

(1) ఇదివరలో చేసిన రద్దు ప్రత్యేకింది తొలగింపబడును.

(2) చెల్లించని కాల్‌పైకము మీద వడ్డీ సంవత్సరమునకు 6 o/o నుండి 3 1/2 o/o కు తగ్గించబడి, యీ తగ్గించిన రేటుతో అయ్యే వడ్డీ షేర్‌హోల్డర్ల నుండి యీ షేర్లమీద వారికి బట్టే దినిదెండు నుండి వసూలుచేయబడును.

గనుక యిందుమూలముగా షేర్‌హోల్డర్లను కోరునదేమనగా 31-7-1954 తేదీ లోపల బాకీపడినపైకము చెల్లించి వారియొక్క రద్దు కాబడిన షేర్లు తిరిగి అమలులోకి తెచ్చుకోవలసినది.

బోర్డువారి అనుజ్ఞప్రకారం.

ది సర్ సిల్క్ లిమిటెడ్.

కె. మురియన్.

నేడె గొప్ప విడుదల.

3-30 గంటలకు.

వేలకొలది చదివినారు.
వేలకొలది పొగడినారు.
ఇప్పుడు వెండి తెరమీద చూచి ఆనందించుడు.

మన సంఘంలో స్త్రీయొక్క స్థానము శరత్‌బాబు యొక్క ప్రఖ్యాతనవల వల్ల తెలుసుకుంటారు.

'శోభ'

తారలు: ఉషాకిరణ్, సునంద, మంజు.

లిబర్టి
హైద్రాబాదు.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

చంద్రకాంత్ — రాయ్‌చూర్.
వసంత్ — పర్భణి.

చమ్రియా రిలీజ్.

EDITED PRINTED AND PUBLISHED BY N. NAROTHAM REDDY M.A., FOR THE GOLKONDA PUBLICATIONS LTD., AT GOLKONDA PRESS, HYDERABAD.